ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 06, నవంబర్ 2024 16 పేజీలు



2వ పేజీలో...

## ఆందోళనలతో దద్దరిల్లిన పత్తి మార్కెట్...!

**వ్యవసాయ మార్కెట్ కు తాళం వేసిన సిపిఐ రైతు సంఘం నేతలు**

**పత్తి రైతుల సమస్యపై కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన బి ర్ ఎస్ నేతలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని పత్తి మార్కెట్ మంగళవారం నిరసనలతో దద్దరిల్లింది.. ఇటు సిపిఐ రైతు సంఘం



## యువత జీవనోపాధి పెంపొందించుకోవాలి

16 లో..

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



## గిరిజనేతర భూహక్కుల కోసం..
# న్యాయ పోరాటం ?

- 1/70 సవరణ సడలింపు కోసం సంఘటితం
- ఏజన్సీలో ఊపందుకుంటున్న సమావేశాలు
- ఆదివాసీ ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా జాగ్రత్తలు
- నాన్‌ట్రైబల్ మధ్య లావాదేవీలు మాత్రమే కోరనున్నారా
- ఎన్‌టిరామారావు సమయంలో సాకారం కాని ప్రయత్నం
- "సమత" తీర్పులో సుప్రీం చెప్పిందేమిటి
- పాతికేళ్ళ తరువాత మళ్ళీ తెరమీదకు
- రాష్ట్ర విభజన సమయంలో పట్టుబట్టి ఉంటే బాగుండేది

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఏజన్సీలోని న్యాయమైన భూహక్కుల కోసం గిరిజనేతర రైతాంగం మళ్ళీ సంఘటితమవుతున్నది. క్రయ విక్రయాలపైనున్న నిషేధాన్ని తొలగింపజేసుకునేందుకు, అవసరమైన న్యాయపోరాటానికి పెద్దఎత్తున సిద్ధపడు తున్నది. పాతికేళ్ళ తరువాత ఇప్పుడిన్నాళ్ళకు ఈ అంశం సమాజంముందుకి రావడమనేది ఒరకంగా ఆసక్తికరమే అయినా.,అనివార్యం కూడా. ఓ ప్రముఖుని నాయకత్వంలో ఈ తరహా సౌకర్యం పొందేందుకు గాను రెండురోజుల క్రితం



2 లో..

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్**

- 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 323 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తింపుపై అధికారులకు శిక్షణ
- సన్న రకం ధాన్యం బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే దక్కేలా చూడాలి
- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి

ఖమ్మం బ్యూరో నవంబర్ 5, ప్రభాత వార్త:

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర గనుల శాఖ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్

2వ పేజీలో...





- క్రీడాకారుల ఎంపికలో లోపించిన పారదర్శకత
- వారికి నచ్చిన వారైతేనే ఎంపిక
- కుటుంబసభ్యులైతే మరింత ప్రాధాన్యం
- వెలుగులోకి రాని విషయాలు ఎన్నో..?
- తీవ్ర ఆవేదనకు గురవుతున్న తల్లిదండ్రులు,పీటీలు
- క్రీడ శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని డిమాండ్

## ప్రతిభ గల క్రీడాకారులపై..
# అణచివేత ధోరణి


ఆళ్లపల్లి, ప్రభాతవార్త :

ఒక క్రీడాకారుడు తాను ఎంచుకున్న క్రీడలో రాణించాలంటే ఎంతో కఠోర దీక్షతో కూడుకున్న విషయం. దానికి ఎన్నో త్యాగాలను సైతం చేయాల్సి ఉంటుంది. కోటి ఆశలతో, లక్ష్యాలను ఛేధించడానికి ఎన్నో కష్టాలను సైతం అధిగమించి పోరాడినా ... చివరికి కొందరు స్వార్ధ పరుల వల్ల ప్రతిభ గల క్రీడాకారులు అణచివేతకు గురవుతున్నారు.



16వ పేజీలో...

9వ పేజీలో...



## ఇంటింటి సర్వేకు..
# సర్వం సిద్ధం

**నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం**

ఖమ్మం నవంబర్ 5, ప్రభాతవార్త:

జిల్లా లోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం ప్రభుత్వం నేటి నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధమైంది.

## రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం చేపట్టిన చర్యల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సన్న రకం ధాన్యం క్రింద ఏ ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశం రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు వడ్లు, సన్న వడ్లకు తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం అలాట్మెంట్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ తాలు పేరుతో కోతలు పెట్టవద్దని అన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే అందాలని అన్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ వెంట వెంటనే అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పరిధిలో వీలైనంతవరకు రైతుకు అనుకూలంగా ఉంటూ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల (1.3 లక్షల సన్న రకం, 70 వేల దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో డీసీఎంఎస్ ద్వారా 27, డిఆర్డీఏ ద్వారా 138, పిఏసీఎస్ ద్వారా 158 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు మొదలగు మౌళిక వసతులు కల్పించామని అన్నారు. మన జిల్లా సరిహద్దు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నందున 14 చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేశామని, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు షిఫ్టులలో చెక్ పోస్ట్ వద్ద ఉండేలా చర్యలుతీసుకున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, లోకల్ రైతు, ధాన్యం దిగుబడి వివరాలను సర్టిఫై చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ప్రైవేటు గోదాములలో అందుబాటులో ఉన్న స్థలం గుర్తించామని అన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనలతో దద్దరిల్లిన పత్తి మార్కెట్...!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆధ్వర్యంలో పత్తి మార్కెట్ గేటుకు ఆ తర్వాత కార్యదర్శి కార్యాలయానికి తాళాలు వేసి నిరసన తెలుపగా, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇతర నాయకులు పత్తి మార్కెట్లో రైతులతో మాట్లాడి ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.. బి ఆర్ ఎస్, సిపిఐ రైతు సంఘం వేరువేరుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాయి.. సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పత్తి రైతులను దగా చేస్తున్నారని దగా చేయకుండా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక రైతులు పంట దిగుబడి తగ్గిపోయి అసలు ఇబ్బందుల్లో ఉంటే సిసిఐ కేంద్రం ద్వారా రైతుకు క్వింటాకు 7,521 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా మార్కెట్లో ఐదు వేలకు మించి రైతుకు ధర లభించడం లేదని ఆయన పేర్కొన్నారు. రైతుల వద్ద పత్తి కొనుగోలు చేయాల్సిన సిసిఐ అధికారులు నానా కొర్రీలు పెట్టి కొనుగోలు చేయకపోవడం వల్ల అనివార్యంగా ధరను తగ్గించి దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుకు పట్టిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం మార్కెట్లో 5,2 00మెట్రిక్ టన్నుల పత్తిని, ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా, సీసీఐ ద్వారా కేవలం 178 మెట్రిక్ టన్నుల పత్తి మాత్రమే కొనుగోలు చేశారంటే మద్దతు ధర రైతులకు ఏ మేరకు అందుతుందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఏ రైతుని కదిలించిన కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మార్కెట్లో పత్తి రైతు దోపిడీని తక్షణమే నిలిపివేయాలని వారికి మద్దతు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని భాగం డిమాండ్ చేశారు. కొనుగోళ్లపై ఆగ్రహంతో ఉన్న రైతులతో కలిసి మార్కెట్ గేటుకు తాళాలు వేసిన సిపిఐ రైతు సంఘం ఆ తర్వాత కార్యదర్శి కార్యాలయానికి కూడా తాళం వేసి నిరసన తెలియజేశారు. పాటలు వేయకుండా అడ్డుకున్నారు. భారీ ధర్నా నిర్వహించడంతో కొంతసేపు కార్యకలాపాలు నిలిచిపోయాయి. సిపిఐ రైతు సంఘం ఆందోళనలతో స్పందించిన జాయింట్ కలెక్టర్ రైతు సంఘం డిమాండ్లన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి రైతు సంఘం నేతలకు రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహమ్మద్ మోలానా, జమ్ముల జితేందర్ రెడ్డి ,ఎర్ర బాబు, దొండపాటి రమేష్ ,అడపా రామకోటయ్య ,పోటు కళావతి ,సీతా మహాలక్ష్మి ,అజ్మీరా రామ్మూర్తి ,వీరేంద్రబాబు ,పగడాల మల్లేష్, వెంకటేశ్వర్లు, వీరభద్రం పాల్గొన్నారు. ..... మార్కెట్లో ఆందోళన చేసిన టిఆర్ఎస్ నేతలు.. టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ నేతృత్వంలో పత్తి మార్కెట్లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఆందోళన నిర్వహించారు. మంగళవారం మార్కెట్ కు చేరుకున్న బిఆర్ఎస్ బృందం పత్తి రైతులతో మాట్లాడారు వారికి జరుగుతున్న అన్యాయంపై అడిగి తెలుసుకుని ఆ తరువాత వారు జిల్లా కలెక్టర్ ను కలుసుకొని మార్కెట్లో పత్తి రైతులకు జరుగుతున్న నష్టం పై వివరించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. రైతులకు సిసిఐ మద్దతు ధర లభించడం లేదని, మార్కెట్లో వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి భారీగా తగ్గి ఇప్పటికే రైతు నష్టపోయి ఉంటే కనీసం మద్దతు ధర లభించకుండా మార్కెట్లో దళారులకే పత్తి అమ్ముకునేలా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పంట మద్దతు ధరతో పాటు పత్తి క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి రూపాయలు బోనస్గా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మార్కెట్లో సబ్సిడీ క్యాంటీన్ ను తిరిగి పునరుద్ధరించాలని వారు కోరారు. జిన్నింగ్ మిల్లులు వద్ద ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని వ్యవసాయ మార్కెట్లలో ఈనామ్ పద్ధతిలో కొనుగోళ్లు జరగాలని ఆ నాయకుల బృందం కలెక్టర్ ను కోరింది. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని ఆ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఆ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ,ఉన్నం బ్రహ్మయ్య ,వీరు నాయక్ ,బి .వీరన్న ,స్థానిక కార్పొరేటర్లు తోట వీరభద్రం ,మాటేటి నాగేశ్వరరావు ,పసుమర్తి రామ్మోహన్, నాయకులు డేరంగుల బ్రహ్మం ఎర్ర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతర భూహక్కులకోసం న్యాయపోరాటం ?

**(మొదటి పేజీ తరువాయి..)**

కీలక సమావేశం జరిగినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. దీనికి తెలంగాణా వ్యాప్తంగా మంచి స్పందన వచ్చినట్లు చెబుతున్నారు. లబ్ధప్రతిష్ఠులైన న్యాయ నిపుణుల సలహా మేరకే ఈ అడుగులు మొదలైనట్లుగా ప్రచారం జరుగుతున్నది. నిజానికి ఇది చాలా ప్రాధాన్యతాంశం. షెడ్యూల్డ్ ఏరియాల్లోని గిరిజనేతర రైతాంగం పడుతున్న బాధలు..అవి అనుభవిస్తున్నవారికే తెలుసు. పోనీ ఈ 1/70 చట్టసవరణ ద్వారా కొత్తగా తెచ్చిన షరతులేవైనా గిరిజనులకు మేలు చేస్తున్నాయా అంటే లేదనే సమాధానమే అనుభవం ద్వారా అర్థమవుతున్నది. సరే ఈ వాదనను వ్యతిరేకించేవారూ సహజంగానే ఉంటారు. అత్యంత ప్రధానమైన ఈ అంశానికి సంబంధించి పూర్వాపరాలను ఒక్కసారి నెమరువేసుకుందాం.

### 1/70 సవరణలోని అంశాలేమిటి ?

1/70 అనగానే గిరిజన పరిరక్షణకు ప్రధాన చట్టమని అంతా అనుకుంటారు. కానీ అలాకాదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఆదివాసీల సంక్షేమంకోసం 1959లో తొలి గిరిజన చట్టాన్ని అమలులోకి తెచ్చుకున్నాం. దీన్ని మాత్రమే ట్రైబల్ఏక్ట్గా చెప్పుకోవాలి. కాగా 1970 సంవత్సరం ఫిబ్రవరి 12 అర్ధరాత్రి నుంచీ 1/70 సవరణ అమలులోకి వచ్చింది. అంటే 1959 మెయిన్ ఏక్ట్కి 1970 లో ఒక సవరణ చేశారు కాబట్టి దాన్ని 1/70 అన్నారు. ఇది కేవలం ఎమెండ్మెంట్ మాత్రమే. ఏమని ఎమెండ్ చేశారంటే.,1959 నాటి ప్రధాన ఆదివాసీ ఏక్ట్లోనేమో "గిరిజన ప్రాంతాల్లోని గిరిజనేతరులు గిరిజనుల భూములు కొనుగోలు చేయరాదని" మాత్రమే నిర్దేశించారు. "గిరిజనేతరుల మధ్య భూక్రయవిక్రయాలను" అందులో ఎక్కడా నిషేధించలేదు. అందువల్ల ఏజన్సీలో నివసించే గిరిజనేరత పట్టాదారులంతా స్వేచ్ఛగా లావాదేవీలు నెరుపుకోవడం జరిగింది. కుటుంబమన్నాక అనేక ఆర్ధిక అవసరాలుంటాయి, సందర్భానుసారం తమ వ్యవసాయ భూములను విక్రయించుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల ఆదివాసీ మెయిన్ ఏక్ట్లో ఈ వెసులుబాటు స్పష్టంగా ఉన్నది. గిరిజనేతర రైతులంతా సంతోషంగా గడిపారు. ఈ పరిస్థితులు ఇలా కొనసాగుతుండగా, 1970లో నాటి సర్కార్ అప్పటి పరిస్థితులకనుగుణంగా "ఎపి 1/70" అంటూ ఒక సవరణ చేసింది. అంటే 1959 చట్టంలో ఏదైతే గిరిజనేతర రైతులమధ్యన లావాదేవీలను కొనసాగించారో ఆ పాయింట్ స్థానంలో "గిరిజనేతరుల మధ్య కూడా భూక్రయవిక్రయాలు చేయరాదని" ఒక సవరణ చేసిపారేశారు. దీంతో నాటి నుంచీ ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఈ సవరణ ఆంధ్రప్రదేశ్కి మాత్రమే ప్రధానంగా వర్తించడం దేశవ్యాప్తంగా ఇలాంటి సమస్యలు లేకపోవడంతో.,ఈ క్లాజ్ని తీసేసి, 1/70 సవరణకే తిరిగి మరో సవరణ చేయాలనే డిమాండ్లు చాలా కాలంగానే సాగుతున్నాయి. గతంలో ఏం జరిగిందో కూడా పరిశీలిద్దాం.

### ఎన్టిఆర్ కాలం నుంచే ప్రయత్నాలు

1/70 సవరణ వల్ల ఇటు గిరిజనేరత రైతులతోబాటుగా, ఏజన్సీలోని అమూల్యమైన మైనింగ్ సేకరణ తద్వారా ప్రభుత్వ ఆదాయాల వంటి అంశాల్లోకూడా అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నందున ఎన్టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఈ షరతులను తొలగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. విశాఖజిల్లా ఏజన్సీ చింతపల్లి ప్రాంతంలో నిక్షిప్తమైఉన్న 550 మిలియన్ టన్నుల బాక్సైట్ సేకరణ, అల్యూమినియం పరిశ్రమల స్థాపన వంటి అవసరాలకోసం 1/70 సవరణలను తొలగించేందుకు దృష్టిసారించినా ఆయన కాలంలో సాకారం కాలేదు. ఆ తరువాత 1999 లో మళ్ళీ ఇది తెరమీదకొచ్చింది. అప్పటి గిరిజన మంత్రి అధ్యక్షతన ఇందుకోసమని ట్రైబల్ ఎడ్వయిజరీ కౌన్సిల్(ట్యాక్) ఏర్పాటయింది. ఈ సవరణ కోసం టెక్నికల్ అప్రూవల్ సాధించే బాధ్యతను సర్కార్ ఈ కమిటీ ముందుంచడంతో, 24.05.2000 తేదీన ట్యాక్ మీటింగ్ నిర్వహించింది. ఇందులోని మినిట్స్ని గవర్నర్కి సమర్పించడానికి వీలుగా అడ్వకేట్జనరల్ ద్వారా అసెంబ్లీలో బిల్ఆమోదం సాధించేందుకు "టేబుల్" చేశారు. గవర్నర్కు రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ సంక్రమింపజేసిన విశేషాధికారాల దృష్ట్యా ప్రభుత్వం ఈ ప్రయత్నాలను ముమ్మరం చేసిందానాడు. కాగా ప్రతిపక్షాల వ్యతిరేకతతో ట్యాక్ ఈ ప్రతిపాదనని తాత్కాలికంగా ఉపసంహరించుకున్నది. అయినా నాటి ఎపి సర్కార్ పట్టువీడలేదు. ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాకూడా గిరిజన చట్టాల చట్రంలో ఉన్నా మరి అక్కడ బాక్సైట్ తవ్వకాలు, అల్యూమినియం పరిశ్రమల వృద్ధి ఎలా జరుగుతున్నదో అధ్యయనం చేయమని ఒక నిపుణుల కమిటీని అక్కడికి పంపింది. ఈ పరంపరలో ఎట్టకేలకు ఒక దశలో "ట్యాక్" 1/70 సవరణలకే సవరణ చేయడానికి మొగ్గు చూపింది. దీంతో కాంగ్రెస్–కమ్యూనిస్టుల ప్రతిఘటనలు, "సమత వర్సెస్ స్టేట్ఆఫ్ ఎపి" కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యం ఈ ప్రయత్నాలకు గండి కొట్టింది. చివరికి ఆగష్టు–2000 లో నాటి ఎపి ముఖ్యమంత్రి స్వయంగా 1/70 సవరణకే సవరణ ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడం గమనార్హం.

### కేంద్ర ప్రభుత్వం కూడా సాయపడలేకపోయింది

కేంద్ర గనులశాఖా మంత్రి కూడా 2000 సంవత్సరంలో ఎపి 1/70 సవరణ విషయంలో అప్పటి ప్రభుత్వ నిర్ణయానికి సానుకూలంగానే వ్యవహరించారు. 10.06.2000 తేదీన ఒక రహస్యనోట్ని కార్యదర్శులకు పంపారు. కానీ అది దాగలేదు. గుట్టురట్టయి ఈ నోట్ పత్రికలకు చేరి నానాగోలయింది. నాటి జార ఖండ్ రాష్ట్ర బిజెపి ముఖ్యమంత్రి బాబూలాల్మరాండీ ఈ పర్యవసానంమీద 15.03.2001 బహిరంగంగా తిరుగుబాటు చేశారు. అలానే కాంగ్రెస్ నాయకులు అర్జున్సింగ్ సయితం ఉభయసభల్లో వ్యతిరేకించారు. సమత కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పుకి ఈ చర్యలు విరుద్ధమని గొంతెత్తారు. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా ఎపికి సాయపడలేకపోయింది.

### సమత కేసులో సుప్రీం తీర్పు

గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వాలు వ్యక్తులతో కలిసి నిక్షేపాలకోసం నిర్వహించాలనుకునే భారీ మైనింగ్ కి వ్యతిరేకంగా "సమత" అనే ఓ సంస్థ జరిపిన న్యాయపోరాటం చివరికి సుప్రీం కోర్టులో తుది తీర్పు పొందింది. సమత వర్సెస్ ఎపి పేరుతో పిలవబడే ఈ కేసులో జస్టిస్ కె.రామస్వామి, ఎస్.సగ్హిర్అహ్మద్ లు 11.07.1977 తేదీన ఇచ్చిన తీర్పులో గిరిజన హక్కులకు భంగం కలుగరాదని తేల్చిచెప్పారు. "వ్యక్తి వ్యక్తిగా ప్రభుత్వంతో భాగస్వాయి అయి ఏజన్సీలో మైనింగ్ చేయరాదని" ఆ తీర్పులో స్పష్టం చేశారు. అంతే కాకుండా రాజ్యాగంలోని 5వ షెడ్యూల్లోని స్ఫూర్తికి నష్టంవాటిల్లరాదని, దేశంలోని ఆదివాసీల హక్కులకు సర్కార్ సేఫ్గార్డ్ గా ఉండాలని పేర్కొనడంతో, 1/70 సవరణలోకి చిన్న సవరణకు కూడా విఘ్నాలు ఏర్పడ్డాయి. "గిరిజనేతర రైతుల మధ్యన మాత్రమే భూక్రయవిక్రయాలను ఆమోదించాలని" మాత్రమే కోరుతున్నారు. దీనివల్ల గిరిజనులకు వచ్చే నష్టంకూడా ఏమీలేదనేదే వాదన. ఏది ఏమైనా ప్రస్తుత గిరిజనేతర రైతుల ప్రయత్నాలు సఫలమవ్వాలనే కోరుకుందాం. కాకపోతే గిరిజన సంఘాలను కూడా ఒప్పించి వారినీ కలుపుకుని వెళితే మరింత ప్రయోజనాలుండొచ్చేమో. అసలు రాష్ట్ర విభజన సమయంలోనే దీనిమీద పట్టుబట్టి ఉంటే బాగుండేదని, ఎందుకంటే 1/70 సవరణ అనేది పూర్తిగా ఆంధ్రప్రదేశ్కే వర్తింపజేశారు కాబట్టి అనే వాదనలూ లేకపోలేదు. ఈ ప్రతిపాదనల నేపథ్యం ఇలా ఉంది. మరి రాబోయేకాలపు ప్రయత్నాల ప్రతిఫలాలేలా ఉంటాయో ఎవరు చెప్పగలరు.

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సెల్‌ఫోన్‌లకు వచ్చే మెసెజ్‌ల పట్ల జాగ్రత్త వహించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. మంగళవారం పట్టణంలోని స్టేషన్‌బస్తీ, బోరింగ్ తండాలో నాఖాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులను కొంత మంది సైబర్ నేరగాళ్ల వలలో పడి పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తపాటించాలని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్‌తోపాటుగా హెల్మెట్ ధరించాలని అన్నారు. పేరెంట్స్ స్టూడెంట్స్‌కు యువతకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం వల్ల చిన్నవయస్సులోనే అతివేగంతో వెళ్లి ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో 25 నుంచి 35 సంవత్సరాల వయస్సుగల వారే ఎక్కువగా ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోవడం వల్ల ఆకుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. మీ ఆప్రాంతంలో ఎవరైనా కొత్తవారు తారాస పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు నాగుల్‌మీరా, సందీప్, సూర్య సిబ్బంది పాల్గొన్నారు.

## ll మంది చనిపోయిన యాక్సిడెంట్ కేసులో కింద కోర్టు శిక్ష ఖరారు

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 5:*

లక్ష్మీదేవి పల్లె మండలం లోతు వాగు శివారులో 2012 డిసెంబర్ 23న జరిగిన యాక్సిడెంట్ లో స్పాట్లో ఏడుగురు చనిపోగా నలుగురు హాస్పిటల్ లో తదుపరి చనిపోయారు. నలుగురు క్షతగాత్రులు అయ్యారు. అప్పటి కొత్తగూడెం త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటస్వామి కేసు నమోదు చేసుకొని కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా 27 మంది సాక్షలను విచారించారు.విచారణ అనంతరము 2022 మే 19న అప్పటి రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దసాని నీలిమ ఇల్లందు మండలం లలితాపురం గ్రామ నివాసి కుంజా శివాజీ కి 304(తి)ఐపీసీ ప్రకారం రెండో సంవత్సరంలో కారాగార శిక్ష 1000 రూపాయల జరిమానా, 337 ఐపిసి ప్రకారం ఆరు నెలల జైలు శిక్ష 500 రూపాయల జరిమానా, మరియు 338 ఐపిసి ప్రకారము రెండు సంవత్సరములు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానంలో అపీలు దాఖలా చేయగా,అట్టి అప్పిలు విచారణ అనంతరము కింద కోర్టులో ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ అప్పీల్ ను కొట్టివేస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు( కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) పి. సి.రామకృష్ణ లు సహకరించారు

## ఊర చెరువులో చేప పిల్లల విడుదల



*ముదిగొండ మండలం నవంబర్ 5*

ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం ఊర చెరువులో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన 42వేల చేప పిల్లలను మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి విడుదల చేశారు.. ఈ సందర్భంగా మత్స్యకారులు ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సునీత ఎల్జిబెత్,ఎంపిడిఓ శ్రీధర్ స్వామి ,యం.ఈ.ఓ రమణయ్య,ఆర్.ఐ ప్రసన్న కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్, బత్తిని పుల్లయ్య,జిల్లా మత్స్యకార అడహాక్ కమిటీ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు,మత్స్యకారులు బల్లి చిన్న వీరయ్య,పెద్ద వీరయ్య,కాకి జీవన్,సెక్రటరీ కొప్పెర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా వైద్య పరీక్షలు చేయడం నేరం

**- తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్**



*తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త*

మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా వైద్య పరీక్షలు చేసి ప్రజలకు న్యూట్రిషన్ కిట్లు, సిరఫ్‌లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చిందని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఈ విధంగా పరీక్షలు, మందుల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ డబ్బులు వసూలు చేయడం నేరంగా భావించి అటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రైవేట్ వ్యక్తులు ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లైతే తల్లాడ మండల వైద్యాధికారికి గాని, ఎంపిడిఓకు గాని, తహశీల్దార్‌కు గాని లేదా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బంగారం దొంగల అరెస్టు



*గుండాల, ప్రభాతవార్త:*

గుండాల నందుగల మణికంఠ జ్యువెలరీ షాపులో చోరీకి పాల్పడ్డ దొంగలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ చంద్రబాను తెలిపారు. మంగళవారం ముగ్గురు ముద్దాయిలైన మలపోలు శివనాగమహేష్(విజయవాడ), బొమ్మిడి సాయికుమార్(విజయవాడ) కాకినాడ శ్రీనివాస్‌చారి(విజయవాడ)లను గుండాల మండలం ముత్తాపురంలో పట్టుకుని అరెస్టు చేశామని కోర్టులో హాజరుపర్చటం జరుగుతుందని అన్నారు. నేరానికి ఉపయోగించిన ఆటోను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న నేరస్తుడిని సైతం త్వరలో పట్టుకుంటామన్నారు. మండలంలో ఎవరైన కొత్త వ్యక్తులు తారాసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామాల్లో సైతం తమ వీదుల్లో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఫలితంగా 100 పోలీసులు చేసే పని ఒక్క సీసీ కెమెరాతో సమానమన్నారు. కేసును వారం రోజుల్లో చేదించిన సీఐ రవిందర్, ఎస్సై రాజమౌళి, సిబ్బందిని ఈ సందర్భంగా డీఎస్పీ అభినందించారు.

## ఘనంగా నాగుల చవితి...

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 5:*

రుద్రంపూర్, గౌతంపూర్ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కార్తీక



వ రా స ం న ం ద ర్భ ం గా నాగుల చవితి జరుపు కోవడం విశేషం. దీపావళి, అ వ రా వా స్య , తరవాత, ఒచ్చే, కార్తీక, శుద్ధ, చేత్ర. న ం ద ర్భ ం గా , ఆడపడుచులు, తెల్లవారు, జమున, ఆలయంలో, ఉన్న, పుట్టలో, భక్తి, శ్రద్ధ, లాతో, పూజలు, జరుపు కున్నారు, ఇ, సంధర్భంగా , ఆలయ,



అ ర్చ క ు లు , అనిల్ , శర్మ గారు, ఆలయ, కమిటీ, వారు, అన్నీ ఏర్పాట్లు , చేసారు.

## నేరాలు-దారుణాలు

## రైలు నుండి పడి వ్యక్తి దుర్మరణం

*(మధిర నవంబర్ 5 ప్రభాతవార్త)*



మధిర రైల్వే జి ఆర్ పి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధిర మోటమర్రి స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు నుండి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. జి ఆర్ పి ఎస్సై పి భాస్కరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సుమారు 25 ఏళ్ల వయసు కలిగి ఉంటాడని,మెరూన్ రంగు షర్ట్ నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించినట్లు ఎస్సై తెలిపాడు. వృత్తిని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదని, ఇతను దిగువకు వెళ్లే రైలు ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఉంటాడని అనుమానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శివ పంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పై ఫోటో గల వ్యక్తిని గుర్తించిన ఎడల ఈ 8712658589, 8712658607నెంబర్లకు సమాచారం అందించాలని జి ఆర్ పి ఎస్సై కోరారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



*తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గొల్లగూడెం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు వడ్డిస్తున్నారా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో చేసిన పనులను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం వడ్డించేలా పర్యవేక్షించాలని హెచ్‌ఎంను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

## సర్వే తీరును పరిశీలించిన ఎంపిడిఓ



*తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుండి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్వే కార్యక్రమంలో భాగంగా సంబంధిత ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్ళి స్టిక్కర్ వేస్తున్న తీరును ఎంపిడిఓ చంద్రమౌళి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్ళి వివరాలు సేకరించి స్టిక్కర్లు వేస్తున్నారా లేదా అని స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లతో ఎంపిడిఓ మాట్లాడుతూ పక్కాగా కార్యక్రమం నిర్వహించాలని, ఎవరికి కేటాయించిన గృహాలను వారే స్వయంగా పరిశీలించి సర్వే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## రూపే కార్డులో చోరీలో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

*తల్లాడ, నవంబర్ 05, ప్రభాతవార్త*

రైతులకు చెందాల్సిన రూపే కార్డులను వాళ్ళ ప్రయోజనం కోసం చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులపై తల్లాడ ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేశారు. తల్లాడ సొసైటీలో రైతులకు చెందాల్సిన రూపే కార్డులు దాదాపు 719 కార్డులు మల్లారంకు చెందిన డి. కృష్ణారావు, బి. సైదులు సొసైటీ కార్యాలయంలో చోరీ చేసి వివిధ ప్రాంతాలలోని ఏటిఎం సెంటర్‌లో డ్రా చేశారని ఎస్సై తెలిపారు. రైతులకు పంపిణీ చేయాల్సిన రూపే కార్డులను ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. సొసైటీలో సభ్యత్వం కలిగిన రూపే కార్డులను దొంగలించడం చట్టరీత్యా నేరమని, దాదాపు రూ. 40,26,000లు డ్రా చేసుకున్నారని సొసైటి సీఈఓ కె. నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## అద్దెకు వరి కోత యంత్రం

### ఈ ఖరీఫ్ సీజన్కు లీజ్కు ఇవ్వడానికి మహిళా సమాఖ్య తీర్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సెర్ప్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం వారు మండల మహిళా సమాఖ్యకు వరి కోత యంత్రం మంజూరు చేసిన విషయం విధితమే. కాగ బుధవారం ఉదయం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు వరి కోత యంత్రం లీజ్పద్ధతిలో ఈ ఖరీఫ్ సీజన్ కు ఇవ్వడం జరుగుతుందని ఐకేపీ ఏపీఎం నాగార్జున తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం 11గంటలకు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వరి కోత యంత్రంను లీజ్కు ఇవ్వడం కోసం మహిళా సమాఖ్య తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఆసక్తి గల రైతులు ఈ సమావేశానికి హాజరై అవసరమైన విధి విధానాలు, షరతులు, అద్దె, అడ్వాన్స్ వివరాలు, అగ్రిమెంట్స్ తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించి, అధిక ధర (అద్దె) చెల్లించేందుకు ముందుకు వచ్చిన వారికి లీజ్కు ఈ ఖరీఫ్ సీజన్కు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి

దుమ్ముగూడెం. ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినాన్ని దుమ్ముగూడెం మండలంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఉదయాన్నే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి సమీపంలోనున్న పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు వేసి పూజలు నిర్వహించారు నాగేంద్రుని పూజించడం వల్ల సర్ప దోషాలు పోతాయని భక్తుల నమ్మకం అలాగే కుటుంబ శ్రేయస్సు తమ తమ కుటుంబాలను చల్లగా కాపాడాలని భక్తులు పుట్టల వద్ద నాగేంద్రుని ప్రార్థించారు దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాల్లో గ్రామ శివారులోనున్న పుట్టల వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజలు నిర్వహించారు.

## మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

కార్తీక మాసం తొలి వారంలోనాగుల చవితి రావడంతో మండల వ్యాప్తంగా మహిళలు మంగళవారం భక్తిశ్రద్ధలతో గ్రామాల శివారు నందు ఉన్న పుట్టలలో నాగేంద్రునికి అత్యంత ప్రీతిపాత్రమై పాలు పోసి ,గుడ్లు నైవేద్యాలు అందించారు. తెల్లవారుజాము నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో స్నానాలు ఆచరించి గ్రామాల సమీపంలోనున్న పుట్టల వద్దకు వెళ్లి పుట్టలో పాలు వేసి పూజలు నిర్వహించారు నాగేంద్రుని పూజించడం వల్ల అనారోగ్య సమస్యలు ,సర్ప దోషాలు పోతాయని నమ్మకం రోజంతా మహిళలు ఉపవాస దీక్ష చేస్తారు .

# అధికార లాంఛనాలతో జవాన్ అంతిమ వీడ్కోలు

### మృతదేహంపై జాతీయ జెండా కప్పిన జవాన్లు నివాళులర్పించిన స్థానిక పోలీసు అధికారులు

భద్రాచలం ప్రభాతవార్త :

అస్సాం రాష్ట్రంలోని ఆర్మీ క్యాంపు పరిసరాల్లో ఏనుగుల దాడిలో మృతి చెందిన జవాన్ కొంగా సాయి చందర్ రావు అంతి వీడ్కోలు అధికార లాంఛనాలతో మంగళవారం భద్రాచలంలో జరిగింది. మృతదేహాన్ని అస్సాం నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు తరలించిన ఆర్మీ అధికారులు అక్కడ నుండి అంబులెన్స్లో స్వగ్రామమైన భద్రాచలంకు తీసుకొచ్చారు. సాయిచందర్ మృతదేహం భద్రాచలం చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు, బంధుమిత్రులు తండోపతండాలుగా తరలివచ్చి సంతాపం ప్రకటించారు. అస్సాం, హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాల నుండి కూడా వివిధ



హోదాల్లో విధులు నిర్వహించే ఆర్మీ జవాన్లు భద్రాచలం చేరుకుని ఆర్మీ వస్త్రధారణతో అంతి వందన సమర్పించి మృత దేహంపై జాతీయ జెండాను కప్పారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న సిఎస్ఐ చర్చి బరియల్ గ్రౌండ్ క్రైస్తవ సాంప్రదాయ పద్దతుల్లో ఖననం చేశారు. మృతదేహాన్ని ఖననం చేసే క్రమంలో అప్పటికే కప్పి ఉంచిన జాతీయ జెండాను గౌరవంగా తొలగించిన జవాన్లు సాయి చందర్ రావు భార్యకు దానిని అప్పగించారు. ఆమె జెండాను అందుకుని గుండెలకు హత్తుకుని రోదిస్తున్న తీరును చూసిన కుటుంబీకులు, బంధుమిత్రులు, స్థానికులు బోరున విలపించారు. దేశరక్షణ



సేవలో ఉన్న చందర్ రావు తన కుటుంబానికి జాతీయ జెండాను అందించి వెళ్లిపోయారని కన్నీరు మున్నీరయ్యారు. విధుల్లో నిబంధ్దత గల జవాన్ గా పేరున్న అతను అందరితో కలివిడిగా, స్నేహ పూర్వకంగా మెలిగే వాడని, మానవసంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే జవాన్ చిన్న వయస్సులోనే కాలం చేయడం బాధాకరమని, ఆ కుటుంబానికి తీరనిలోటని అస్సాం ఆర్మీ క్యాంపు నుండి వచ్చిన జవాన్ రెహమాన్ తో పాటు పలువురు జవాన్లు అన్నారు. అతనితో ఉన్న సాన్నిహిత్య సంబంధంతో అస్సాం నుండి కూడా ఆర్మీ కుటుంబాలు తరలివచ్చాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉంది. జావాన్ మృతి వార్త తెలుసుకున్న భద్రాచలం సీఐ సంజీవరావుతో పాటు ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అంతిమ వీడ్కోలులో పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్, ఆర్టీఐ కన్వీనర్గా న్యాయవాది సతీష్ కుమార్

### నియమాక పత్రం అందించిన ఎంఎల్ఏ పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ ఛైర్మెన్ సీనియర్ న్యాయవాది పొన్న అశోక్ గౌడ్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ కన్వీనర్గా నియమక పత్రాన్ని బూర్గంపాడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది భజన సతీష్ కుమార్కు అందించారు. ఈసందర్భంగా ఆయన న్యాయవాది భజన సతీష్ కుమార్ ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి వారికి అవసరం అయిన లీగల్ సెల్ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజలకు న్యాయ సలహాలు అందించాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను కాపాడాలని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని, కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, అఖిల భారతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఎంపీ రాహుల్గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను కాపాడాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మీరు చేసిన సేవలు, ఎన్ఎస్యూఐ విద్యార్థి విభాగం, యూత్ కాంగ్రెస్ విభాగం నాయకుడిగా పని చేసిన మీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ కన్వీనర్గా ప్రజల కోసం పని చేస్తారని నమ్మకం ఉందన్నారు. ఈ నియమక పత్రాన్ని స్థానిక ఎంఎలె పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేసి, ఎంఎలె పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం న్యాయవాది భజన సతీష్ కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ కన్వీనర్ గా నియమించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ ఛైర్మెన్, సీనియర్ న్యాయవాది పొన్న అశోక్ గౌడ్కి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకి, ఎంపీలు బలరాం నాయక్, రఘురాంరెడ్డి, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యకి, జిల్లా ఎంఎల్ఎలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పర్ణశాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన టూరిజం ఎస్ ఈ సరిత



దుమ్ముగూడెం ప్రభాతవార్త..

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను టూరిజంశాఖకు చెందిన ఎస్ ఈ సరిత మంగళవారం పర్ణశాలను సందర్శించి పరిశీలించారు కేంద్ర ప్రభుత్వ చేపట్టిన పథకం ద్వారా పర్ణశాలలో సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులతో టూరిజం శాఖ చేపట్టిన భవన నిర్మాణపనులు సీతవాగు వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి తదితర పనులను ఆమె పరిశీలించారు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సిబ్బందిని గుత్తేదారును ఆమె ఆదేశించారు అలాగే పర్ణశాలలో ఇంకా చేయవలసిన అభివృద్ధి పనుల గురించి పరిశీలించారు భక్తుల సౌకర్యార్థం బయో లెట్రిన్ నిర్మాణాలను చేపట్టేందుకు సాధ్య సాధ్యాలను ఆమె పరిశీలించారు ఆమె వెంట పలువురు టూరిజం శాఖ అధికారులు పర్ణశాల దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చర్ల : ప్రభాతవార్త :



చర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సిఈవో జిలానీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చర్ల దోసిళ్లపల్లి ఉప్పరిగూడెం కొయ్యూరు లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు ఏ,గ్రేడ్ ధాన్యం క్వింటాను 2350 కామన్ రకం ధాన్యానికి 2300 మద్దతు ధర అని తెలిపారు.సన్న ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయలు మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.

# సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

ఈనెల 18 19 20 తేదీలలో అన్నపురెడ్డిపల్లిలో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించేటట్లుగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన పై జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా తయారయ్యేటట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మంచి ప్రాజెక్టుల రూపొందించాలని





సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాలైన ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, సహజ వ్యవసాయం, రవాణా మరియు సమాచార వ్యవస్థ, విపత్తు నిర్వహణ అనే అంశాలను వివరిస్తూ వాటిలో ఎటువంటి ప్రాజెక్టులు రూపకల్పన చేయవచ్చు అనే అంశాలను విశదీకరించారు. అంతేగాక జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మునగ సాగు, వర్షపునీటి గుంటల తయారీ, అలాగే సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు వంటి వాటి గురించి వివరిస్తూ వీటిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆలోచనాత్మకమైన ప్రాజెక్టులను తయారుచేసి విద్యార్థిని విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేటట్లుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతి రాజు, రిసోర్స్ పర్సన్ లు సంపత్ కుమార్, చంద్రశేఖర్, తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం...

*పాల్వంచ టౌన్ నవంబర్ 5 (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో అమరవీరుల వారోత్సవాల సభ నిర్వహించడం జరిగింది. బంద్రుగొండ గ్రామ శాఖ కార్యదర్శి కంటే వీరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ ఎంఎల్‌మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ... భూమి ,భుక్తి ,ఈ దేశ విముక్తికై వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని. భారత దేశంలో అర్ధరాత్రి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటినా ఇంకా 80 కోట్ల మందికి పైగా పేదలు ఉన్నారని. ప్రభుత్వాలు, పాలకులు ఎందరు మారినా ... పేద ప్రజల బతుకులు మారడం లేదని. ధనికులు ఇంకా పెద్ద ధనికులు గా ఎదుగుతున్నారని 50 కోట్ల కు పైగా పేదలు అర్థాకలితో అలమటిస్తున్నారని. దోపిడీ పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని. ఈ దోపిడీ బూర్జువా వర్గాల ను కూల్చివేసి పేదోళ్ళ రాజ్యాన్ని స్థాపించేందుకు ఎందరో వీరులు పోరాడి రాజ్యహింస లో, పోలీసుల భూటకపు ఎన్ కౌంటర్ లో,భూస్వాముల గుండాల దాడుల్లో వీరమరణం పొందారని. ఆ వీరుల ఆశయ సాధనకై నేటి యువత విప్లవ రాజకీయాల్లోకి వచ్చి సమ సమాజ స్థాపన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ సభ లో ప్రగతి శీల యువజన సంఘం మండల నాయకులు.కంటే గోవర్ధన్ గ్రామ శాఖ సభ్యులు:వెంపటి జనార్ధన్, కంటే ప్రభాకర్, బాబు, వెంకటప్పయ్య, యన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

### ఆటోవాలా లకు ఎస్ఐ హెచ్చరిక.



*చంద్రుగొండ (ప్రభాతవార్త)*

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గంజి స్వప్న హెచ్చరించారు. మంగళవారం ఎస్సై స్వప్న అధిక ప్రయాణికులతో వెళ్తున్న ఆటో వాళ్లను ఆపి ఉదయం, సాయంత్రం వేళల్లో అధికసంఖ్యలో వ్యవసాయ కూలీలతో ఆటోడ్రైవర్ లు ప్రయాణం చేస్తున్నారన్నారు. ప్రమాదాలపై ముందస్తుగా ఆటోడ్రైవర్ లకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అధిక ప్రయాణికులతో ప్రయాణించే డ్రైవర్లపై, ఆటోలపై జరిమానాలు విధిస్తున్నామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు రెట్టింపు విధిస్తున్నామని హెచ్చరించారు.

## బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షుడి సస్పెండ్

*ములకలపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుంటు కృష్ణ పనితీరు బాగోలేక పోవడంతో పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మంగళవారం తెలిపారు. బిఆర్ఎస్వి అధ్యక్షుడి వ్యవహార శైలి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉండటం వల్ల కృష్ణను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు





*చంద్రుగొండ (ప్రభాతవార్త)*

నాగుల చవితిని పురస్కరించుకొని చంద్రుగొండ మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న నాగులపుట్టకు, మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఉన్న పుట్టలో నాగదేవతలకు మహిళలు గుడ్లు, పాలు, పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల చవితి అంటే నాగదేవతలకు ఆరాధించే పండుగ కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు.. నాగదేవతలకు పూజలు చేయడం ద్వారా దోషాలు తొలగి అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## కుల గణన సర్వేకు కాంగ్రెస్ కార్యకర్తలు సహకరించాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వా ల

*పాల్వంచ టౌన్, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులకు సహకరించాలని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు శ్రేణులకు పిలుపునిచ్చారు. పాల్వంచ పరిధిలోని అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 6 వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నదని, కుటుంబ యజమానితోపాటు వారి కుటుంబ సభ్యుల వివరాలు అధికారులు సేకరిస్తారన్నారు. ఈ సమగ్ర సర్వేలో యజమాని కులం, వృత్తి, వయస్సు, వ్యాపారం, ఉద్యోగం, నివాస ప్రాంతం, వంటి 75 అంశాలతో నిర్వహిస్తారన్నారు. ఈ సర్వే లోనే కులగనన సర్వే కూడా జరుగుతుందన్నారు. ఈ సర్వే అనంతరం కార్డులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్డు వలననే ప్రభుత్వం ఇచ్చే పథకాల పంపిణీ ఆధారపడి ఉన్నందున అందరూ ఈ సర్వేలో పాల్గొనాలని కొత్వాల అన్నారు. పట్టణాల్లో మండలాల్లో చేపట్టే సమగ్ర సర్వేక కార్యక్రమానికి కుటుంబ యజమానులతో పాటు ప్రజలు అధికారులు సహకరించాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ ప్రాంతాల్లో అధికారులు చేపట్టే సర్వే వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి సర్వేలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింత నాగరాజు, కాపర్తి వెంకటాచారి, వై వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, ఎస్.కె చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, వాసు మల్ల సుందర్రావు, సూర్య కిరణ్, అజిత్, శనగ రామచందర్, మస్నా శ్రీనివాసరావు, పాబోలు నాగేశ్వరరావు, ఎస్ కే భాషా, బాలకృష్ణ, సీనియర్ అడ్వకేట్ సంజీవరావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్దారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ.

### .. ఈ నెల 8న ప్రత్యేక క్యాంపు...

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు తపాలా శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం హెడ్ పోస్ట్ మాస్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్ దారులు ప్రభుత్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని, రూ.70 నామమాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశముందని తెలిపారు. సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్ లో క్యాంపు ఉంటుంది,,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్ దారులు ఈపీఎ 95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు..

## కొత్త కమిషనర్ ను కలిసిన కొత్వాల...



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

పాల్వంచ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె. సుజాతను డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలసి అభినందించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ని శాలువా బోకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్‌ఎం కోఆర్డినేటర్ బత్తి కిషోర్ ,కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణరావు , బాలినేని నాగేశ్వరరావు, చింత నాగరాజు, వై వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, వాసు మల్ల సుందర్రావు ,శనగ రామచందర్ రావు, మస్నా శ్రీనివాస్, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్ ,ఉండేటి శాంతి వర్ధన్, శ్రీలతారెడ్డి ,అరుణ రెడ్డి, వేము రాంబాబు, పాకలపాటి రోశయ్య చౌదరి, సంధు ప్రభాకర్, చెరుకుపల్లి సూర్య కిరణ్, గంధం నరసింహారావు, సోముల గూడెం నాగేశ్వరరావు, ఎస్.కె భాషా, ప్రశాంత్ కాలనీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చెయ్యద్దు .

*చంద్రుగొండ (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్న ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు లేని పేద కుటుంబాలకు ప్రభుత్వం త్వరలో ఇండ్లను మంజూరీ చేస్తుంది అని తెలంగాణ మంత్రులు ప్రకటనలు చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు భోగి కృష్ణ తెలిపారు మంగళవారం చంద్రుగొండలోనే ఆయన నివాస గృహంలో మాట్లాడుతూ మరొకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీలే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేస్తుందంటూ ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది కానీ కాంగ్రెస్ పార్టీ కాదు. అటువంటప్పుడు పేదలుకు ఇచ్చే ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ జోక్యం ఏమిటి? అసలు ఈ కమిటీలకు ఏ చట్టబద్ధత ఉంది?రాష్ట్రాన్ని పాలిస్తుంది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులా? లేక కాంగ్రెస్ పార్టీ నాయకులా? కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ వేయడం వలన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి నచ్చిన వారినే ఎంపిక చేసే అవకాశం ఉంది. అదేవిధముగా అవకతవకలు జరిగే అవకాశం ఉంది. దీని వలన నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది . కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కమిటీల ద్వారా కాకుండా గ్రామసభలు నిర్వహించి , ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి కులాలు ,మతాలు పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి అని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

*రుద్రంపూర్, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న చుంచుపల్లి మండలం లోని పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పెషల్ ఆఫీసర్ సురేందర్ మోహన్ఆకస్మికంగా తనికి చేసారు. ఈ సందర్బంగా పెనగడప కేంద్రం నకు ధాన్యం తోసుకోని వచ్చిన రైతులతో మాట్లాడతూ.. రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, ఈ సందర్బంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు మాట్లాడతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా జిల్లాలోని రైతులకు



అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పోందాలని తెలియజేసారు, తప్పకుండా నిబందనల ప్రకారం ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే నే ప్రభుత్వ మద్దతు ధర వర్తిసుందని రైతులకు తెలియజేసారు, జిల్లా సహకార శాఖ అధికారి సయ్యద్ ఖుర్షిద్ గారు మాట్లాడతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా సక్రమంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని ఆదేశాలు జారిచేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు, జిల్లా సహకార శాక కార్యాలయం సూపర్ డెంట్ డి రాజు, డిసిసిబ్యాంకు ఖమ్మం బ్రాంచి కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, రైతులు ముగితే కరుణాకర్, రూపన దుర్గరావు,కట్టా నాగయ్య, కట్టా సాంబశీవ రావు, మన్నే నాగేశ్వర రావు, హమాలీ మేస్త్రి చింతా నాగేశ్వర రావు, రైతులు పాల్గోన్నారు.

# గ్రామగ్రామాన సిపిఐ వందేళ్ల ఉత్సవాలు జరుపుకుందాం : పాషా

*చుంచుపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)* : 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యాలయం "రజబ్ అలీ భవన్"లో మంగళవారం జరిగిన పార్టీ విస్తృత కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఇటీవల పాల్వంచలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో పలు అజెండా అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజలకు చేస్తున్న సేవలు, కూనంనేని నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై



ఇటీవల వందల సంఖ్యలో పార్టీలో చేరారని, వీరికి ప్రాథమిక సభ్యత్వం అందించి పార్టీ శిక్షణాతరగతులు నిర్వహించాలన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామగ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మండల సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ద్రుష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. గనిగళ్ల వీరాస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, పొలమూరి శ్రీనివాస్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణే మా ధ్యేయం



*పాల్వంచ క్రైమ్, నవంబర్ 5:*

అంకిత భావంతో విధి నిర్వహణ చేపడుతూ.. పోలీస్ శాఖకే వన్నె తెచ్చి, ఔరా అనిపించారు. 2009లో పోలీస్ శాఖలో ప్రవేశించి, అలుపెరగని యోధులుగా ముద్ర వేసుకున్నారా రక్షకబటులు. సర్వీస్ లో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడిగిన సందర్భంగా గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఎస్సైతో కేక్ కట్ చేయించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. గ్రామీణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న తేజావత్ నాగేశ్వరరావు, దుబ్బ ప్రసాదరావు, విజయ్ కుమార్, మోహన్ బాబు లు 2009 బ్యాచ్ పోలీసులు. పలు స్టేషన్లలో విధులు చేపట్టి, ప్రజా మన్ననలు పొందారు. విధి నిర్వహణలో ముక్కు సూటిగా వ్యవహరిస్తూ.. శాంతి భద్రతల పరిరక్షణలో నేటి మేటిగా నిలిచారు. ప్రస్తుతం ఈ నలుగురు గ్రామీణ పోలీస్ స్టేషన్లో విధులు కొనసాగిస్తున్నారు. మంగళవారం ఎస్సై సురేష్ ద్వారా కేక్ కట్ చేయించి, ఒకరికొకరు అలింగణం చేసుకున్నారు. ఒత్తిడిని అధిగమించి, అంకురిత దీక్షతో ప్రజాసేవలో నిమగ్నమవుతామని ప్రతిన బూనారు. ఉన్నతాధికారుల ఆదేశాలు, ఎస్ హెచ్ ఓ సూచనల మేరకు విధులు చేపడతామని స్పష్టం చేశారు.

## గుత్తి కోయలకు నిత్యవసర సరుకులు పంపిణీ పోలీసులు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

లక్ష్మీదేవిపల్లి మండలం లో మంగళవారం చుంచుపల్లి సర్కిల్ సీఐ రాయల వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి లు తెల్లవారుజామున గుత్తి కోయ గ్రామాలైన గంగమ్మ తల్లి గుంపు, క్రాంతి నగర్ కాలనీ, భాష గుంపు, మధ్య గుంపు,లో పర్యటించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అలాంటివారు ఎవరైనా వస్తే పోలీసులకు తెలియజేయాలి అన్నారు. అనంతరం గట్టు మల్ల గ్రామంలోని రైతు వేదికలో 200 కుటుంబాలకు 800 కిలోల బియ్యం 300 కిలోల పప్పు మరియు ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

## ఐఎన్టీయూసీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం

*రుద్రంపూర్, నవంబర్ 5:*

మంగళవారం రోజున కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ అధినాయకత్వం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది, ం కార్మికుల అక్టోబర్ నెల జీతం లో గుర్తింపు సంఘం నాయకులు దేవాలయ నిధి కోడ్ నెంబర్ మీద ప్రతి ఉద్యోగి జీవితంలో 500 రూపాయలు ఏఐటీయూసీ యూనియన్ చందా కట్ చేయడం జరిగింది, కావున దీనిని మేము ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ఖండిస్తున్నాం, కార్మికుల అనుమతి లేకుండా వారి జీతం చిట్టి లో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారు? సింగరేణి యాజమాన్యానికి ।విగిగేది యూనియన్ సూటిగా ప్రశ్నిస్తుంది, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికులకు వారి అనుమతి లేకుండా అక్టోబర్ నెల జీతం లో ఒక్కొక్కరికి 500 చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ నం.పై రికవరీ చేసినట్లుగా మా దృష్టికి వచ్చింది, కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ పేరిట రికవరీ చేయటం ఇది యజమాన్యానికి తగదని, ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీ కి సంబంధించిన ఆతరైజేషన్ మరియు స్టేట్మెంట్ తో సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే (ఆథరేజేషన్) రికవరీ కొరకు అనుమతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే అట్టి మొత్తాన్ని తిరిగి వాపస్ చెల్లించి ఇలాంటి విషయాలలో ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యం పై ఉన్నదని అలాగే ఏఐటీయూసి యూని యన్ కార్మికులను అయోమాయంకు గురి చేస్తున్నదని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బి రాజేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ,ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ కార్యదర్శి సైమన్, బాలు, ఐ మంత్స్ ,వై శంకర్, సకినాల సమ్మయ్య, గోల్కొండ నవీన్, జల్లికిరణ్,ఫిట్ కార్యదర్శిలు , చిలక రాజయ్య, గోపికుమార్ స్వామి,ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి,శనిగరపు కుమార్, కే, నట్రాజ్, సంఘరావు సాగర్, కరుణా కర్, రవి, క్రాంతి, రవీందర్, చందులాల్, ఓం వాసు, లక్ష్మణ రాజు, ఎర్రబల్లీశ్వర్, దుర్గా సింగ్నరసింహారావు,వేణుగోపాల్,సాంబమూర్తి ,రామస్వామి, ప్రభాకర్ , జి ఎఫ్ లెవెన్ బాబు,భాను కమల్, రమాకాంత్, ఏడుకొండలు, గోపాల్, వెంకట్ స్వామి, రఫీ దిన్, రైమా, సాయి పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## కులగణన సర్వే లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలి

*పాల్వంచ టౌన్, నవంబర్5 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆశయాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 వ తారీకు నుండి చేపట్టే కులగణన సర్వే లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పిలుపునిచ్చారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు రూపుమాపాలని, రానున్న రోజుల్లో చట్ట సభల్లో జనాబా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా చేపట్టే ఈ సర్వే లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని మరియు దీనికి పట్టణ, మండల కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బంది కి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది అయితా గంగాధర్, బట్టు మురళి నాయక్, ఎల్డియం కోర్డినేటర్ బద్ది కిషోర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్ రావు, రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య, పట్టణ ఓబీసీ అధ్యక్షులు చారి, ఎస్టీ నాయకులు రాము నాయక్, మైనారిటీ నాయకులు చాంద్, ఇమ్మానుయేల్, సాంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ షేక్ షఫీ పాల్గొన్నారు.

## బీసీ కులగణన ను ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి...

*కొత్తగూడెం, నవంబర్ 5 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమ్మకంగా చేపట్టిన బీసీ కులగణన కుటుంబ సర్వే ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానునందున బీసీ ఈ తెగకు చెందిన ముస్లింలు యొక్క ఉప కులాన్ని పేర్కొన వలిసి ఉంటుంది, బీసీ ఈ ముస్లింల ఉప కులాల లో 14 రకాల వృత్తి దారుల లో మీరు ఏ వృత్తి కి చెందినవరో సర్వే వారు వచ్చినప్పుడు సబ్ క్యాస్ట్ తప్పకుండ నమోదు చేయించ కోవాలని లేని యెడల బీసీ ఈ రిజర్వేషన్ వర్తించదని నయీామ్ ఖురేషి పేర్కొన్నారు ముఖ్యంగా జీవో నెంబర్ 16 తేదీ 11.03.2015 ప్రకారం ముస్లింల ఉప కులాలలో బీసీ ఈ లో 14 రకాల వృత్తి దారులు ఉండగా ఎక్కోవా శాతం ఖైక్ లు ఖురేషిలు ఉన్నారని పేర్కొంటూ బీసీ ఈ ఉప కులాల వారు ఏమైనా సెందేహాలు ఉంటే తనను తప్పక సంప్రదించాలని కోరారు.

## బాల కార్మికులకు విముక్తి కలిగించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 5:*



వస్త్ర దుకాణాలు, మార్కెట్స్, హోటల్స్, ఇటుక బట్టీలు, వ్యవసాయ పనులలో బాల కార్మికులు పనిచేస్తున్నారని వారిని ఆదుకునేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం "బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన" క్యాంపెన్ లో భాగంగ మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్ లో ఉన్న వస్త్ర దుకాణాలు, లాడ్జిను మరియు శాస్త్రి రోడ్ లో ఉన్న మార్కెట్ లో ఆకస్మిక తనికిని నిర్వహించి హమాలీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లల ను తప్పనిసరిగా బడిలో చేర్పించాలని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, బాల కార్మిక చట్టం ప్రకారం పనిలో పెట్టుకున్న యజమాని పైన కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక నిర్మూలనకు సంబంధించి తల్లిదండ్రులలో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా న్యాయమూర్తి అన్నారు.ఈ తనికిలో పాల్వంచ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగరాజు, ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శాస్త్రి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో పంట నష్టపరిహారంపై రీసర్వే చేయాలి



ప్రభాతవార్త బోనకల్:

బ్రాహ్మణపల్లి గ్రామంలో పంట నష్టపరిహారంపై రీసర్వే చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు, సిపిఎం నాయకులు కరివేద మోహన్ రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో విలేక సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణపల్లి రెవెన్యూ పరిధిలోని సాగు చేసిన పత్తి, వరి సాగు ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్నాయి. ఏఓ, ఏఈఓలు తప్పుడు సమగ్ర పంట నష్ట సర్వే చేసి అర్హులైన రైతులను నష్టపరిచరన్నారు. బీడు భూములకు, వ్యాపార స్థలాలలకు, సాగ చేయని భూములకు, భూమి లేని వారికి పంట నష్టపరిహారం అందించారని ఆరోపించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాల తర్వాత బ్రాహ్మణపల్లి పరిధిలోని నష్టపరిహారం పొందిన రైతుల వివరాలను అందజేశారన్నారు. పంట నష్టపరిహారం పొందిన వారిలో పెద్ద ఎత్తున అనర్హులు లబ్ది పొందారని విమర్శించారు. తిరిగి మరల రిసర్వే చేసి అనర్హుల నుంచి నష్టపరిహారం వెనక్కితీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు అర్హులకు నష్టపరిహారం అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మందడపు రామారావు, సిపిఐ నాయకులు చెరుకూరి ప్రసాదరావు, రైతులు సాధినేని సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిబిసిని పరిశీలించిన ఎన్ఎస్పి డిఈ

ప్రభాతవార్త బోనకల్:

ముష్టికుంట్ల పరిధిలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు ఎన్ఎస్పి డిఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈ రాజేష్, రైల్వే జేఈ రాజేష్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. కెనాల్ కు తాత్కాలిక మరమ్మత్తులు చేసి, నీరు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కొద్ది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, సకాలంలో నీరు అందిస్తామని తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత పనులు చేపట్టాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీమియా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతు సంఘం నాయకులు కొంగర భాస్కరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, షేక్ ముస్తాఫా, సిపిఎం నాయకులు దూబ శ్రీనివాసరావు, షేక్ ఖాసీం, టీఆర్ఎస్ నాయకులు దోప్ప ప్రసాద్, కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ చాంద్ పాషా, రైతులు బంధం వెంకన్న, చారగాని రామారావు, పర్సగాని గోవర్ధన్, బంధం వేణు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## డోర్ టు డోర్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డిఓ

(మధిర నవంబర్ 5ప్రభాతవార్త)

నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమగ్ర సర్వే ను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు అధికారులకు సూచించారు. మంగళవారం మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో మధిర పట్టణ పరిధిలోని 17వ వార్డులో ఆయన ఇంటింటి స్టిక్కరింగ్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఈ సర్వే ప్రతి ఒక్క కుటుంబానికి ఉపయోగపడుత oందని, ఈ సర్వే కు వచ్చిన వారికి కుటుంబ సభ్యులు పూర్తిస్థాయిలో పారదర్శకమైన సమాచారాన్ని అందించి నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లను గుర్తించి తగిన సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం ఆయన మధిర తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు అక్కడ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధికారులతో సమావేశమయ్యారు. మ ధిర మండలం,పట్టణంలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నియమితులైన వారితో బాధ్యతాయుతమంగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే సందేహాలు సమస్యల ప్రశ్నలకు క్షేత్రస్థాయిలో కి వెళ్లి పరిష్కరించి సమగ్ర కుటుంబ సమాచారం నమోదు చేసుకునే విధంగా చూడాలని ఆర్డిఓ సూచనలు చేశారు.

## రెండవ ఏఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయండి



బోనకల్:ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్ నందు జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం జిల్లా అధ్యక్షురాలు తమ్మారపు జయమ్మ పిలుపునిచ్చారు. బోనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం లో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను ఏఎన్ఎంలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎం గా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 17 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ప్రభుత్వము తమను కనికరించలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని మరి కొంతమంది డిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చినవారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగి గానే పదవి విమరణనో లేక మరణం తోనే జీవితం ముగుస్తుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. . వాస్తవానికి రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు వీరి జీతం చాలా తక్కువగా ఉంటుందని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు 52000 రావాల్సిన వారికీ 27,000 వస్తుందన్నారు. ఆ వచ్చే 27000 లలో రికార్డులకు , ఉద్యోగంలోని ఇతర ఖర్చులకు 10వేలకు పైగా హెచ్చించాల్సి వస్తుందన్నారు. వీరి జీతాన్ని చూపించి వీరిలో కొంతమందికి రేషన్ కార్డు తొలగించారని తద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా మాకు ఉపయోగపడటం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసే వీళ్లకు ఏ ప్రభుత్వం కూడా కనీసం హెల్త్ కార్డు కూడా ఇవ్వలేని దారుణమైన స్థితిలో వారున్నారన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిరవధికా సమ్మె నిర్వహించినప్పుడు సమస్యల పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ ఆ హామీలను వరకు నెరవేర్చ లేదన్నారు. ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎలైట్ హోటల్ నందు జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ..ఈ కార్యక్రమంలో పి వాణి, జి వెంకటరమణ ,టీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిబిసీకి శాశ్వత పనులు తక్షణమే చేపట్టాలి



. ప్రభాతవార్త బోనకల్:

బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ నాయకులు కొంగర భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముష్టికుంట్ల పరిధిలోని బిబిసీని రైతులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. రైల్వే అధికారులు మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా వారి సౌకర్యం కోసం కాలువపై డ్రాపును కూల్చివేశారని అన్నారు. ఎన్ఎస్పీ, రైల్వే అధికారులు కెనాల్ పై తాత్కాలిక పనులు చేపడతామని, కొద్దిరోజుల్లో పనులు ప్రారంభిస్తామనడం బాధాకరమని అన్నారు. 800 మంది పైగా రైతులు ఇప్పటికే వ్యవసాయ భూములను మొక్కజొన్న సాగుకు సిద్ధం చేసుకున్నారని, యుద్ధ ప్రాతిపాదికన శాశ్వత పనులు చేపట్టి రైతులకు నీరు అందించాలని కోరారు. ఎన్ఎస్పీ, రైల్వే అధికారులు నమన్వయంతో తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించి శాశ్వత పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనుల్లో వందలమంది రైతులు భాగస్వామ్యులవుతామని, పనుల్లో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొప్ప ప్రసాద్, పండగ సర్వకృష్ణ, జానపాటి నాగేశ్వరరావు, ఆవుల వెంకటకృష్ణ, దారగాని రామారావు, కొండ సీతారాములు, షేక్ అబ్జల్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రభాతవార్త బోనకల్ నవంబర్ 5

పోలీస్ నిఫా బోనకల్ మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు గల పేరబత్తిని లలిత భర్త ఆదాం వీరు గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో వైద్యం చేయించుకోక గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు పేరబత్తిని లలితమ్మకు 40,000 వేల రూపాయలు మంజూరి అయింది అట్టి చెక్కును గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు సిఫారసు చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు గారికి పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ గారికి కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ, కమిటీ గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు కోటపర్తి సతీష్ , దిరిపురపు సత్యనారాయణ, లింగాల అంజి, తెలకపల్లి వీరయ్య ,తోటమాల రవి, గుజ్జు సురేష్, పేరబత్తిని కృష్ణ. పెద్దలు మరసకట్ల మోక్ష నందం మొదలగు వారు పాల్గొన్నారు

## రికార్డులను పరిశీలించిన డిపిఓ ఆశాలత



ముదిగొండ:ప్రభాతవార్త

ముదిగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిపిఓ ఆశాలత, మరియు డి.ఏ.ఎల్.పి.ఓ. రాంబాబు, సువర్ణపురం, న్యూ లక్ష్మీపురం, గ్రామాలలో పారిశుద్ధం గురించి ఆ ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పంచాయతీ అధికారికి తగు సూచనలు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

(మధిర నవంబర్ 5ప్రభాతవార్త)

మధిర మార్కెట్ యార్డ్ నందు గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో రైతులు పండించిన ధాన్యాన్ని మధిర మార్కెట్ యార్డ్ నందు గ్రామ సమైక్యల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, టౌన్ ఎస్ఐ సంధ్య, ఎంపీడీవో బి. వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ టివిఎల్ఎన్ శాస్త్రి మండల వ్యవసాయ అధికారి అనిల్ మధిర రైతు వేదిక ఏఈఓ గ్రామ సమైక్య సిసి రమాదేవి మరియు గ్రామదీపికలుశాంతి మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

## జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 5 (ప్రభాతవార్త):**



వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, వ్యవసాయ, సహకార, డిఆర్డిఏ, తూనికలు కొలతలు రవాణా,మార్కెటింగ్ శాఖ అధికారులు రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ... ఈ వానకాల సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తీసుకుంటున్న చర్యలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను, వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దనిఅధికారులకు సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోళ్ల ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,95,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా తో 165 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ,బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు నిర్ణయించినట్లు చెప్పారు. ఎవరు ఎటువంటి ఒత్తిడికి తెచ్చినా నాణ్యతలేని ధాన్యం కొనుగోలు చేయవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓ పి ఎం ఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గ్రైన్ కాలిపర్స్, టార్పాలిన్, తేమయంత్రాలు, వేయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు తదితర సామాగ్రి అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు సమాచారం అందించాలన్నారు. క్రాప్ట్ బుకింగ్ ప్రకారం సన్న ఓట్లు వేసిన రైతుల వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో



సన్న ఒడ్లు, దొడ్డు వడ్లకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లో తాలు కట్ చేయడానికి వీలు లేదని నాణ్యతను కొనుగోలు కేంద్రాల వద్దే పరిశీలించి పంపాలని సూచించారు. అనంతరం 2024 వానాకాలం సీజన్ ధాన్యం మద్దతు ధరకు సంబంధించిన గోడపత్రికను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిసిసి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

## మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు

## ఘనంగా ఉత్సాహపురితంగా జరిగిన సిపిఎం రఘునాథపాలెం మండల 4వ మహాసభ

**రఘునాథపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త:**



పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం కమ్యూనిస్టులే అని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక పువ్వాడ ఉదయ్‌కుమార్ నగర్ గ్రామ పంచాయితీలో సిపిఎం రఘునాథపాలెం మండల4వ మహాసభ మండల నాయకులు షేక్ రహీం, మంగా, కుమార్‌ల అధ్యక్షతన ఘనంగా ఉత్సాహపూరితంగా జరిగింది. మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపికైన సిపిఎం శ్రేణులు హాజరయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందు పువ్వాడ నగర్‌లో సిపిఎం పథకాన్ని సీనియర్ నాయకులు షేక్ జానిమియా ఎగురవేసి స్థుపాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడంలేదని వారు ఆరోపిం చారు. హామీల అమలుకు పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్దం కావాలని పేద ప్రజల కోసం నిరంతరం ప్రజాసమస్యలపై నికరండా పోరాడేది సిపిఎం, కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సా హం వస్తుందని పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్దంకావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి యస్.నవీన్‌రెడ్డి, గత మూడు సంవత్స రాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు. అనంతరం సిపిఎంరాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడిందని భవిష్యత్‌లో మండలంలో సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వ రరావు, వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, నవీన్‌రెడ్డి, ప్రజాకవి దేవేంద్ర, ఎర్ర శ్రీనివా సరావు,దొంగల తిరుపతి రావు, తుమ్మ విష్ణువర్ధ న్, పిన్నిటి రమ్య, జబ్బర్, ఎస్‌కెవి ఏమీరా, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సదానందం, అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, బండారు యాకయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్, గ్రామ కార్యదర్శి కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాగులచవితి వేడుకలు

**ఖమ్మం కల్చరల్, నవంబర్5, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా మహిళలు భక్తి శ్రద్ధలతో నాగులచవితి పర్వదినాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్ధిని నాగుల చవితి పండుగా జరుపుకోవడం ఆనవాయితీ. నాగుల చవితి రోజున ఉదయాన్నే లేచి తలంటు స్నానం పోసుకొని ఇంట్లో దీపారాధాన చేశారు.నాగేంద్ర అష్టోత్తరం పటించారు. అనంతరం పుట్ట వద్దకు వెళ్ళి ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజను జరిపారు. చలిమిడి,చిమ్మిలి(నువ్వులతో చేస్తారు). అరటిపళ్ళు, తాటి బుర్ర గుంజు, తేగలు మున్నగునవి నివేదన చేశారు. పూజయైన పిదప నైవేద్యం పెట్టి ఉపవాసం ఆచరించారు. మహిళలు పుట్ట దగ్గరకు వెళ్ళి పసుపు, కుంకుమలు చల్లి పూజలు నిర్వహించారు.నగరంతోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయంలోని నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామాల్లో సహితం నాగుల చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.

# కొలాబెరా కంపెనీకు 28మంది యస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 5, ప్రభాతవార్త:**



స్థానిక యస్‌బిఐటి ఇం జనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళజాతి కంపెనీ కొలాబెరా వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అర్హులైన 120 మది సియస్‌సి,ఈసిఈ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఎనలిస్ట్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు 6నెలల శిక్షణకాలంలో 3లక్షల రూపాయలు లభిస్తుందని, శిక్షణ అనంతరం హెచ్‌సిఎల్‌కు అర్హత సాధించిన వారికి 4లక్షలరూపాయలు వార్షిక ఆదాయంగా అందుతుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులకు విద్యార్జనతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎల్లప్పుడు అగ్రగామిగా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు అకడమిక్ తరగతులతో పాటు వారికి శిక్షణ కోసం వివిధ కంపెనీల ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్, సిస్కో నెట్ వర్కింగ్, పైథాన్ ట్రైనింగ్ ఎడబ్ల్యూయస్, సర్టిఫికేషన్ మొదలైన వాటిలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే కళాశాల గత కొన్ని సంవత్స రాలుగా 275,294,400 పైచిలుకు నియామకాలతో జిల్లాలోనే అగ్రగామిగా కొనసాగుతుందని తెలిపారు.

# ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన ఐటీడీఏ పీవో

**భద్రాచలం 05 నవంబర్, ప్రభాతవార్త :**



ప్రభుత్వ కళాశాల, పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు మడకం శ్రీవిద్య దొర 800 మీటర్ల లాంగ్ జంప్, ఎస్కె అమీన్ షాట్ పుట్, బి పృద్వీక 600 మీటర్ల లాంగ్ జంప్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయ్యి నేషనల్ కు డిసెంబర్ నెలలో ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతి స్థాయి క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం నాడు సాయంత్రం తన ఛాంబర్ లో రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొన్న వీరు ముగ్గురిని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ గిరిజన పిల్లలు తప్పనిసరిగా ఒడిశా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి క్రీడలలో మెడల్స్ సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన వారిని ఆశీర్వదించారు. జాతీయ స్థాయి క్రీడలకు సెలెక్ట్ అయిన విద్యార్థినిలకు ఐటీడీఏ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల కోచ్ గిరి ప్రసాద్, పునేం కృష్ణ దొర, ముర్ల రమేష్ రెడ్డి,, పాయం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలి




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

**అదనపు కలెక్టర్ డా. పి. శ్రీపి.హెచ్.సి లో మందుల వివరాలతో బోర్డు ఏర్పాటు**

**బయోమెట్రిక్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు**

**గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించాలి**

**వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నవంబర్ 5, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పి.హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు. టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఫస్ట్ టైం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి. కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సి న పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని, అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రిలో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కు సర్వం సిద్ధం

ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా వేశారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక తో 3654 ఇబి లుగా చేపట్టి, 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్వైజర్ల, 5 గురు నియోజకవర్గ అధికారులను నియమించారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపర్వైజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా ఏర్పాటు చేశారు. ఖమ్మం కు డిప్యూటీ సిఇఒ నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సత్తుపల్లి కి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు లను నియమించారు. ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేశారు. సర్వేలో 75 ప్రశ్నలు ఒక ఇంటి సర్వేకు సుమారు 30 నిమిషాల సమయం ప్రతి అవకాశం ఉంది. రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేయాలన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయనున్నారు. ఒక్కో సర్వేయర్ కు 150 ఇండ్లు కేటాయించారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, 15 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయనున్నారు .డాటా ఎంట్రీ ఆపరేటర్లను , మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ, పర్యవేక్షణ చేస్తూ, వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సర్వే తీరు ప్రజల నుంచి ఎలా ఉంటుందోనని జిల్లా యంత్రాంగం కొంత ఆందోళనగా ఉంది. ప్రజల నుంచి సమగ్ర వివరాలు సేకరించే అంశంలో సున్నితంగా ప్రశ్నలను సంధించడం మంచిది. స్నేహపూర్వక వాతావరణంలో అధికారులు ఇంటింటికి తిరిగి సమగ్ర సమాచారం కోసం ఇటువంటి ఒత్తిడి లేకుండా సేకరించడం మంచిది.



## మ్యాథమేటిక్స్‌లో సత్తాచాటిన న్యూఇరా విద్యార్థులు

**రాష్ట్ర స్థాయిలో బహుమతులు కైవసం**

ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 5, ప్రభాతవార్త: అబాకస్ మ్యాథమేటిక్స్‌లో రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన న్యూఇరా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర 8వ యుసిఎమ్ఎస్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్2024 హైదరాబాద్‌లోని హరియాన్ భవన్‌లో నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొనగా న్యూఇరా పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న తుపాకుల అర్జున్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలవగా, తుపాకుల ఆరాధ్య నాల్గొవ స్థానాన్ని దక్కించుకున్నారు. స్నేహిత కన్వేషన్ సాదించి ప్రతిభ కనబరచారు. పాఠశాల చైర్మన్ ఐవి రమణారావు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబాకస్ అనేది హోలిస్టిక్‌బ్రెయిన్ డెవలప్‌మెంట్ సిస్టమ్‌గా గుర్తించబడిందని, అబాకస్ అనేది లెక్కింపు సాధనం కంటే ఎక్కువ అని ఇది మెదడును మెరుగుపర్చడమే కాకుండా పిల్లలకు అద్భుతమైన మానసిక గణిత సామర్థ్యాలను ప్రదర్శించేలా చేస్తుందని పరిశోధనలో తెలింది అని తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.



## మండల మహాసభలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రఘునాథపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త: మంగళవారం పువ్వాడ ఉదయ్‌నగర్ గ్రామ పంచాయితీలో నిర్వహించిన సిపిఎం పార్టీ నాలుగవ మహాసభలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 5 మంది లబ్దిదారులకు ఒక లక్ష 13వేల 500 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి మోసం చేశారు

**శ్రీవినాయక ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలి**

**విలేకర్ల సమావేశంలో బాధితులు**

ఖమ్మం, నవంబర్ 5, ప్రభాతవార్త: ఖమ్మంలోని శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు బాల నాగమణి, బాల నాగన్న డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌కు చెందిన బాల నాగమణి పురుగుల మందు తాగి గత నెల 9వ తేదిన శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేయడం జరిగిందని ఆస్పత్రిలో చేరే ముందు సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి ఆస్పత్రిలో అడ్మిట్ చేయించుకున్నారని 5రోజుల పాటు చికిత్స చేసి 2లక్షల యాభై వేల బిల్లు వేశారని పేషంట్ కండీషన్ సీరియస్‌గా ఉందని తక్షణమే హైదరాబాద్ తరలించాలని యాజమాన్యం ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిపారు. చికిత్స సక్రమంగా చేయకుండా కాలయాపన చేసి 2లక్షల60వేలు బిల్లు వేశారని దానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తమ ఆస్పత్రి బ్లాక్‌లిస్టులో ఉందని బిల్లులు ఇవ్వడం కుదరదని చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ తీసుకునే ముందు బిల్లులు ఇస్తామని చెప్పి డిశ్చార్జ్ అయ్యే ముందు బిల్లులు ఇవ్వడం కుదరదని మోసం చేశారని బాధితులు ఆవేదన వెళ్లబుచ్చారు. దీనిపై ఆస్పత్రి నిర్వాహకులను ప్రశ్నించిన క్రమంలో తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తూ ఆస్పత్రి సిబ్బంది చేత దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. పెషెంట్‌ను అర్జంటుగా బయటకి తీసుకుపోవాలని లేకపోతే బయటకు గెంటివేయడం జరుగుతుందని మీరు దిక్కున్నచోట చెప్పుకోమంటూ తమపై తమ బంధువులపై దౌర్జన్యానికి దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం ఆస్పత్రి నిర్వాహకుల నిర్లక్ష్య ఫలితంగా పెషెంట్ అపస్మారక స్థితిలోకి వెళ్లిందని హైదరాబాద్ తరలించి అక్కడ మెరుగైన వైద్యాన్ని పొందామని వారు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల దౌర్జన్యానికి పాల్పడుతూ బ్లాక్‌లిస్టులో ఉన్న ఆస్పత్రి అంశాన్ని పెషెంట్ బంధువులకు తెలుపకుండా అడ్మిట్ అయి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇవ్వకుండా మోసం చేశారని అటువంటి ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రెస్‌మీట్ అనంతరం బాధితులు డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతిబాయికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## విశ్రాంత పోలీసులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

క్రైమ్ ఖమ్మం నవంబర్ 5 ప్రభాతవార్త : విశ్రాంత పోలీసులు ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ సూచించారు. మంగళవారం విశ్రాంత పోలీసు అధికారులు సిబ్బందికి శ్రీరామ్ కిడ్నీ మూత్ర




అవయవ శస్త్ర చికిత్స నిపుణులు కే గురునాధరావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 60 ఏళ్లు నిండిన పురుషులు తప్పకుండా మూత్రపిండాల సంబంధిత పరీక్షల ఆవశ్యకతను వివరించారు అశ్రద్ధ చేస్తే కిడ్నీలు ప్రమాదంలో పడతాయని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యాన్నైనా లెక్కచేయకుండా రాత్రింబవళ్లు ఒత్తిడి గురవుతూ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు అనారోగ్య సమస్యలు వేధించకుండా ముందస్తుగా ఉచిత పరీక్షలు నిర్వహించిన డాక్టర్ కే గురునాధరావు ను ఈ సందర్భంగా శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు




# స్థానిక పోరుపై యువత గురి

**ఆశావాహుల్లో అలజడి**

**శత్రువులు మిత్రులు అవుతన్నారు**

**సర్పంచ్‌గా పోటీ చేసేందుకు**

**పలువురి ఆసక్తి**




*కరకగూడెం,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలు కానుంది. వచ్చే నెలలో సర్పంచ్ ఎన్నికలు జరిపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో ఆశావాహుల్లో అలజడి మొదలైంది. ఎప్పటి నుంచో ప్రజల్లో ఉంటూ వారికి అవసరమైన సేవలు చేస్తున్న నాయకులు టికెట్‌ను ఆశిస్తున్నారు. వారితోపాటు నిత్యం నీడలా నాయకుల వెన్నంటి ఉంటూ మండల స్థాయి, గ్రామస్థాయిలో సలాం చేసేవారు సైతం పోటీకి సై అంటున్నారు. ఒకరు ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న బ్యాచ్ అయితే, మరో బ్యాచ్ పైస్థాయివారిని నమ్ముకునే పోటిల్లో దిగుతున్నారు. శత్రువులు మిత్రులుగా మారుతున్నారు. ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి మునుపెన్నడూ లేనంత ఆసక్తి కల్గించే అవకాశాలున్నాయి. కరకగూడెం మండలంలో 16 గ్రామ పంచాయితీలు ఉండగా నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శతవిధాలుగా ప్రయత్నిసున్నారు. మరోవైపు పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభావితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ ఎక్కడా తమ మనస్సులోని మాటను బయట పెట్టడం లేదు. నేతలతో టచ్‌లో ఉంటున్న ఆశావాహులు స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే టికెట్ కోసం తంటాలు పడే బదులు ఇప్పటి నుంచే పైరవీలు చేసుకోవాలనే ఆరాటం ఆశావాహుల్లో ఎక్కువైంది. రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యవత ధోరణిలో ప్రస్తుత మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నారు. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతోమంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనలో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్కిలకు సిద్ధమవుతన్నారు. ఊరిలో అధికారం చెలాయించ వచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు. దీంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకుల హవా స్పష్టంగా కనిపించే అవకాశముంది.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలో నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తీ శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా తెల్లవారు జామునుండే పుట్టలో పాలు పోసేందకు మహిళలు తరలి వచ్చారు. నాగదేత విగ్రహాలపై పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పద్దమ్మ తల్లి దేవస్థానం నందు ఆలయకమిటీ ఆద్వర్యంలో ఆలయ ఆర్చకులు బ్రమ్మా శ్రీ ఉల్లి నర్సింహాచారి నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎంఈఓను సన్మానించిన వైద్యసిబ్బంది

*కరకగూడెం,ప్రభాతవార్త*



మండలంలో ఎంఈఓగా విధులు నిర్వహిస్తున్న గడ్డం మంజాలను మంగళవారం కరకగూడెం వైద్యసిబ్బంది ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా పోలెబోయిన కృష్ణ మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, గురువు లేని విద్య గుడ్డిదేనని అభివర్ణించారు. మెరుగైన సమాజం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు ప్రభాతవార్త నవంబర్ 05:*

మణుగూరు జడ్పీ కో ఎడ్యుకేషన్ హై స్కూల్ నందు మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను మణుగూరు మండల విద్యాశాఖ అధికారి స్వర్ణలత ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు టాలెంట్ టెస్టులు రాయడం ద్వారా సృజనాత్మకత, సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుంది అన్నారు .ఈ టాలెంట్ టెస్ట్ ను ఈ నెల 7న స్కూలు స్థాయిలో, ఈనెల 21న మండల స్థాయిలో, 28న జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో వచ్చేనెల 14 15 16 తేదీల్లో నిర్వహించబడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్, యుటిఎఫ్ మండల కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్, యశోద ,శ్రీలత, ఐలయ్య ,త్రినాథ్, సత్య దేవి ,నర్సింగ్ రావు రామకృష్ణ, స్వరూప రాణి శ్రీనివాసరావు, సింగ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల పక్షాన నిరంతర పోరాటాలు

**ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్ట కోసం పనిచేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 05:*



నిరుపేదల పక్షాన సిపిఐ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మణుగూరు మండల గిరిజన సమైక్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు పినపాక ఏజెన్సీలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ , మైనార్టీలు మైనార్టీలు అంతా కలిసే ఉంటారని అన్నారు అధికారంలో ఉన్నా లేకున్నా పేదల పక్షాన పోరాటాల నిర్వహిస్తూ వారి అండగా ఉంటామన్నారు. వచ్చేనెల 26న సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాలు ఎగరవేయాలని, పార్టీ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈనెల 9న పాల్వంచలో జరగనున్న గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు అనంతరం నూతన మణుగూరు మండల గిరిజన సమైక్య కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బాడిస సతీష్ , కార్యదర్శిగా వజ్రా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా కనితి సత్యనారాయణ , కురసం సత్యం, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన ప్రసాద్, పర్షిక రామారావు, కోశాధికారిగా సోడే సాయి,, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పొదేం దేవా తో పాటు మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబరావు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి, లక్ష్మీనారాయణ, జంగం మోహన్ రావు, డి.సుధాకర్ , రాయల బిక్షం, కొత్తపల్లి సీతారాములు పాల్గొన్నారు.

## రైతులతో ముఖాముఖి

*మణుగూరు, ప్రభాతవార్త నవంబర్05:*

మణుగూరు మండల కేంద్రంలోని గుట్ట మల్లారం గ్రామంలో రైతు వేదిక నందు నందు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులతో ఆన్ లైన్ లో శాస్త్రవేత్తలు ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మీ తాతారావు ఏఈవోలు కొమరం లక్ష్మణరావు హారిక, రైతులు తదితరులు పాల్గొన్నారు



## చింతిర్యాల కాలనీలో పశువైద్య శిబిరం

*అశ్వాపురం, నవంబర్ 05, ప్రభాతవార్త.*



జిల్లా పశు పశుగణాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యంలో (గోపాలమిత్ర గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరం ) మండల పశువైద్యాశాల పరిధిలో గల చింతిర్యాల కాలనీ గ్రామం నందు అశ్వాపురం పశు వైద్యు రాలు డాక్టర్ ఎస్ కే రూబీనా ఫారహీన పర్యవేక్షణలో మంగళ వారం పశు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరానికి రైతులు 32 గేదెలు, 15 దూడలను తీసుకురావడం జరిగింది .గేదెలను పశు వైద్యురాలు పరీక్ష చేసి అవసరమైన మందులు అందించారు, దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు ఈ కార్యక్రమం లో జిల్లా గోపాలమిత్ర సూపర్ వైజర్ బి. లక్ష్మణ్ , వి ఎల్ వో విజయశ్రీ గోపాలమిత్రలు . నాగరాజు, జి. మహేష్, ఓఎస్ రాజబాబు, మాజీ ఉప సర్పంచ్ వెన్న అశోక్ , మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

*ప్రభాతవార్త పినపాక*

స్థానిక ప్రజలు సహకరించాలి. విద్యుత్ ఏఈ వేణుగోపాల్. మండల పరిధిలోని జనంపేట గల సబ్స్టేషన్ పరిధిలోని దుగేనేపల్లి ఫిడర్ లో బుధవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ దుగినేపల్లి ఫిడర్ 11 ( విద్యుత్ సరఫరా వైర్ ల సంబంధించిన మరమ్మతుల దృశ్య బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని స్థానిక ప్రజలు, రైతులు సహకరించాలని అయన కోరారు.

## శ్రీరామ మహా యాత్ర

*మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్05:*

కంచి నుండి శ్రీరామ మహా యంత్రం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో ప్రత్యేక రథం లో అయోధ్యకు వెళ్లే క్రమంలో మంగళవారం మణుగూరు కు రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు. ఘన స్వాగతం పలికారు. మహా యంత్ర రథంలో ఉన్న శ్రీరామచంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు హారతులు ఇచ్చారు. మణుగూరుకు విచ్చేసిన నేపద్యంలో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామిని అర్చకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి: గుమ్మడి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఉద్యమాలను ఉధృతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పిడిఎస్‌యు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలో సంఘం నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, విప్లవ ఉపాధ్యా ఎమ్ఎల్సి నీలం రామచంద్రయ్య సంస్మరణ సభ కాంపాటి పృథ్వీ అధ్యక్షతన జరిగింది. సభభ ప్రారంభానికి ముందు వేలాది మంది విద్యార్థులతో జగదాంబ సెంటర్ నుంచి పాత బస్టాండ్ ప్రధాన రహదారి మీదుగా సభ ప్రాంగణం సాహితి డిగ్రీ కళాశాలకు చేరుకున్నారు. అనంతరం విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన వారికి నిశాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.



భూమి, భుక్తి, విముక్తి కోసం కులం, మంత, దోపిడి, పీడిత ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ల లేవనివని అన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు. 78సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో ప్రజల కనీస మౌళిక అవసరాలను తీర్చలేకపోయారని ప్రజలు వాటి కోసం నేటికీ పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత, గిరిజన బడుగు, బలహీన పేద వర్గాలను దూరం చేసే కుట్రలను పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు మాత్రమే శరణ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆవుల అశోక్, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుమ్మడి అనురాధ, పీవోడబ్ల్యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ, నాయిని రాజు, బి.నరసింహారావు, వాంకుడోతు అజయ్, బుర్ర వెంకన్న, లక్ష్మణ్, వెంకటేశ్, నరేందర్, శివ, పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

అమరుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షరాలు కుర్సం సిధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబ అన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ సభ వారోత్సవాల సందర్భంగా ఇల్లెందు మండల చీకటిగండ్ల అడవిలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద జెండాను ఎగరవేసి నివాళులు అర్పించారు. జార్జిరెడ్డిని మతోన్మాదులు ఉస్మానియా యూనివర్సిటీలో హత్య చేసిన అనంతరం ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం చేసి పీడీఎస్‌యూ నిర్మాతగా నిలిచారని



అన్నారు. నాడు విద్యార్థి ఉద్యమం ఉధృతమతున్న సమయంలో జంపాల, రామచంద్రయ్యలను ఇల్లెందు మండలం చీకటిగండ్ల అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి హత్యచేసారని గుర్తు చేశారు. ఎమర్జేన్సీ కాలం అనంతరం సైతం విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసిన అనేక మంది అసువులు బాసారని వారందరికీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలో నాటికి నేటికి ఏవిదమైన బార్పు రాలేదని కేవలం పాలకుల స్వార్థ పూరిత ప్రయోజనాలే తప్ప ప్రజలకు, విద్యార్థులకు ఒనగూరింది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాల తోనే సమస్యలు పరిష్కరించబడుతాయని అమరుల ఆశయాల మేరకు వారి స్ఫూర్తితో ఉద్యమాలలో విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వివేక్, అరుణ్, పవన్, నాయకులు సాగర్, ఉదయ్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 24న పద్మశాలి కార్తీక వనసమారాధన



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఈ నెల 24వ తేదీన పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీ కార్తీక సమారాధన నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కోడికొండ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకున్నట్లే ఈ కార్తీక మాసంలోనూ రొంపేడు చెక్‌పోస్టు వద్ద మామిడి తోటలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాజ్‌కుమార్, ప్రముఖ నేతల హాజరవ్వనున్నట్లు తెలిపారు. ఇల్లందులో పద్మశాలి కుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలో బాగంగా కీలక ఘట్టం ప్రకటించనున్నట్లు తెలిపారు. కులబాంధవులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిరిమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి దోమల మహేశ్వర్, గౌరవ సలహాదారులు ఊరుగొండ ధనుంజయ్, కోశాధికారి సిరిమల్ల రమేశ్, ఆర్గనైజింగ్ సతీశ్, ఇంకా కమిటీ వేముల వెంకటనర్సయ్య, కర్నాటి వెంకటరాజు, గోచికొండ ఈశ్వర్, వలుపదాసు రాజేశ్, రాహుల్, పర్వ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## లింగన్న ఆశయాల సాధనకు పోరాడుదాం

గుండాల, ప్రభాతవార్త:



దోపిడి పీడన లేని సమాజం కోసం పోరాడుతూ రోళ్లగడ్డ వందిగుట్ట వద్ద ఎన్‌కౌంటర్ హత్య చేయబడ్డ అమరుడు లింగన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృసి చేయాలని ఎన్డీ మండల కార్యదర్శి ఆరెం నరేశ్, డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి పిలుపునిచ్చారు. మంగళవారం రోళ్లగడ్డ గ్రామంలో లింగన్న స్థూపం వద్ద జరిగిన సంస్మరణసభలో నాయకులు మాట్లాడుతూ పిన్న వయస్సులో పేద ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం ఉద్యమ బాట పట్టిన గొప్ప నాయకుడని అన్నారు. సింగరేని ఓపెన్‌కాస్ట్‌కు వ్యతిరేకంగా పోడు భూముల పట్టాల కొరకు పెద్ద ఎత్తున ప్రజలను మీకరించి ఉద్యమాలు నిర్వంచాంన్నారు. ప్రజల నోట్లో నాలకలా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటిన వ్యక్తిగా ఎప్పటికీ గుర్తుండి పోతారని అన్నారు. నేటి యువత లింగన్న ఆశయాలకు అనుగునంగా ఆయన బాటలో నడిచినప్పుడే నిజమైన నివాళులు అర్పించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పెండకట్ల పెంటన్న, పూనెం పొట్టయ్య, పాయం ఎల్లన్న, కల్తీ నరసింహరావు, గొగ్గల శ్రీను, భానోతులాలు, ఈసం కోటన్న తాటి రమేశ్, మోకాళ్ల ప్రసాద్, ఈసం సుధాకర్, వాగబోయిన బుచ్చయ్య, ఆరెం జోగయ్య, చింత కోటేశ్, సరసయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను జయప్రదం చేయండి

ఇల్లెందు, ప్రభాతవార్త:

నేడు కొత్తగూడెంలో జరగనున్న ఎస్సీ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ పిలపునిచ్చారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోన మాదిగ మాదిగ ఉపకులాలందరూ ఈ విజయోత్సవ సభకు భారీ ఎత్తున హాజరై సభను విజయవతం చేయాలని కోరారు. బుధవారం కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్ ఏరియాలోని ఉర్దూనగర్ ఫంక్షన్‌హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమనేత, మాదిగ ఉపకులాల పెద్దన్న ఇటుక రాజు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోశాల దుర్గారావు, రాచపల్లి చంద్రశేఖం తాళ్ల శివ, ఎం ప్రకాశ్, ఏ శేషు, శశి, ఎనగంటి సాగర్ పాల్గొన్నారు.

## విజయవంతంగా టీజేఎస్ సభ్యత్వ నమోదు

గుండాల, ప్రభాతవార్త:



టీజేఎస్ వ్యవవస్థాపక అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదివేల క్రియాశీల సభ్యత్వాలు, 40వేల ప్రాథమిక సభ్యత్వాలు పార్టీ టార్గెట్‌గా నియమించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఒకటి రెండు మండలాలు మినహా ప్రతి నియోజకవర్గంలో 500 క్రియాశీల, 1500 ప్రాథమిక సభ్యత్వాలను నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో నాయకులు బాధ్యతాయుతంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. చర్ల, వాజేడు మండలాలలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ప్రొ.కోదండ రామ్ త్వరలోనే పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షడు గ్లోపల్లి రమేశ్; కుంజా రామ్మూర్తి, వట్టం కృష్ణయ్య, ముత్తయ్య, రాములు, భద్రం పాపారావు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయం అందజేసిన ఉపాధ్యాయులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండలం పోలారం గ్రామంలో దీపావళి పండగ రోజున విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటితో పాటు రూ.3లక్షల నగదు అగ్నికి ఆహుతయ్యాయి. కుటుంబానికి చెందిన ఎస్.సాయి కొమరారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నేపథ్యంలో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవత్వంతో ఆకుటుంబానికి రూ.17వేల ఆర్థికం సహాయాన్ని అందజేశారు. తోటి విద్యార్థి కుటుంబం నష్టపోయిన విషయాన్ని గుర్తెరిగిన స్నేహితులు, పాఠాలు బోధించే ఉపాధ్యాయులు శ్రీరామ్ రమేశ్ కుటుంబానికి అందించిన ఆర్థిక సహాయంను గ్రామ పెద్దలు, సర్పంచ్ అభినందించారు.

## కులగణనలో మున్నూరుకాపులు జాగ్రత్తలు పాటించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కుల గణన సర్వేలో మున్నూరుకాపు కుటబాంధవులందరూ పాల్గొని వివరాలను తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయించుకోవాలని మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పింగళి నరేశ్ అన్నారు. మంగలవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న కుల గణన సర్వేలో మూన్నూరు కాపులు జాగ్రత్తగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. కుల గణన సర్వే చేసే ఎన్యూమనేటర్ వచ్చినప్పుడు సర్వేలోని 6వ ప్రశ్నకు మన సామాజిక వర్గం బీసీ అని చెప్పాలన్నారు. 6వ ప్రశ్నకు కింద బాక్సులో దీని కోడ్ 3అని రాయాలని, అదే విధంగా 7వ ప్రశ్నకు మన కులం పేరు కేవలం మున్నూరుకాపు కులం అని మాత్రమే చెప్పాలని 7వ ప్రశ్నకు కింద సమాదానం రాసే బాక్స్‌లో దీని కోడ్ 098 అని రాయాలన్నారు. 8వ ప్రశ్నకు కులం ఇతర పేర్లు ఉంటే అటువంటివి ఏమీ లేవని చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా మున్నూరుకాపు అని చెప్పాలని లేని పక్షంలో కాపు అని మాత్రమే చెబితే 04 కింది ఆంధ్రకాపుగా 007 కోడ్‌లో తప్పగా నమోదు అవుతుందని అన్నారు. సర్వే మొత్తం పూర్తయ్యాక వివరాలను పూర్తిగా పరిశీలించి సంతకం చేయాలన్నారు.

# గిరిజన హక్కుల కొరకు పోరాడటమే గుగులోత్ ధర్మాకు నిజమైన నివాళి

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

*భారీ ఎత్తున తరలివచ్చిన గిరిజనులు*

*గిరిజన సాంప్రదాయ ఆట, పాటలతో సాంస్కృతిక కళా ప్రదర్శన*



<u>*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాతవార్త:*</u> తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ దర్మానాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో గిరిజనులకు ఉన్న హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అందుకు ప్రజాస్వామికవాదులు,గిరిజన సంఘాలు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలపై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది గిరిజనుల ఉనికికే ప్రమాదం వచ్చే విధంగా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పేరుతో కులాల నిచ్చెన మెట్ల వ్యవస్థను ప్రతిష్టించే ప్రయత్నం జరుగుతున్నదని అందరం కలిసి తిప్పికొట్టాలని అన్నారు. గిరిజనుల హక్కుల సాధించాలంటే గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు అమరజీవి గుగులోత్ ధర్మాగారిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని అదే ధర్మాగారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ గిరిజన సమస్యలపై పోరాడేందుకు గిరిజన నాయకులు మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఐక్యంగా కలిసిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్త గిరిజన సమ్మేళనానికి హాజరై జయప్రదం చేసిన ప్రజలకు



ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ శాసనసభ్యులు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, పి.సోమయ్య, గుగులోత్ ధర్మాగారి సతీమణి కౌసల్య,కొడుకు కూతురు, గుగులోత్ రవికిరణ్, ఐఆర్ఎస్ బానోతు



విజయబాయి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూడ్ ధర్మనాయక్, ఆర్ శ్రీరాంనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రామచందర్ నాయక్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, పొన్నం వెంకటేశ్వరరావు,తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి, జిల్లా కార్యదర్శి బోడ వీరన్న, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్‌నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కీ నాయక్, బానోత్‌రాంమూర్తినాయక్, హైకోర్టు న్యాయవాది జోగ్రామ్ నాయక్, సేవాలాల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, ఎల్ఎస్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, బానోత్ రమేష్ నాయక్, టిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



<u>*వైరా, నవంబర్05,ప్రభాతవార్త:*</u> వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె మంకెన రాణి క్యాన్సర్‌తో బాధపడుతుంది. నిరుపేద కుటుంబం కావడం వలన వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి వైద్య ఖర్చుల నిమిత్తం మాజీ జెడ్పిటిసి బొర్రా ఉమాదేవి రూ.20వేలు, ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ బత్తుల నర్సింహారావు కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్, కుతాటి వాసు, దుగ్గిరాల ఏలీషా, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల బాబు, వసంత సుధాకర్, దుగ్గిరాల లాజర్, భూనాద్రి నవీన్, దుగ్గిరాల మహేష్, కుతాటి భూషణం, మంకెన శరన్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో లయన్స్ సేవలు



<u>*వైరా, నవంబర్05,ప్రభాతవార్త:*</u> వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కీర్తిశేషులు సుధారాణి రెండో వర్ధంతిని పురస్కరించుకొని భర్త పోలు వెంకటేశ్వరరావు సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జెడ్పిటిసి మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, పోలు వెంకటేశ్వరరావు, కోన నర్సింహారావు, ఆశ్రమ నిర్వాహకులు విజయ, వృద్ధులు తదితరులు పాల్గొని సుధారాణికి నివాళులు అర్పించారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



<u>*వైరా, నవంబర్05,ప్రభాతవార్త:*</u> వైరా మండల కేంద్రంలో పూర్వ శివాలయంలో శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో శ్రీసాయి మందిరంలో నాగులచవితి వేడుకలను మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు. కార్తీకమాసంలో దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగులచవితి పండుగ అంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు జరుపుకుంటారు. నాగులచవితి నాడు నాగేంద్రుని శివ భావంతో అర్చిసేనత సర్వ రోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని నమ్మకం నాగుల చవితి నాడు భక్తులు పొద్దున్నే స్నానమాచరించి శుభ్రమైన దుస్తులు ధరించి గుడికి వెళ్లి పుట్టలో ఆవు పాలు పోసి నాగ పూజను చేసి చలిమిడి చిమ్మిరి నువ్వులతో నివేదిన చేశారు. కోరిన కోరిక నెరవేరాలని పూజించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వివాహిత స్త్రీలు ఉపవాసం ఉన్నారు. సర్వదేవతలను ఆరాధిస్తూ పసుపు కుంకుమ పూలు పండ్లు నైవేద్యం వంటివి నాగదేవతకు సమర్పించారు. నాగదేవతను దర్శించుకొని పుట్టలో పాలు పోశారు. సర్వ దేవతలకు పండ్లు పూలు కుంకుమ సమర్పించి ధూపదీప నైవేద్యాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు చెవి పోగులు కుట్టించారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి




<u>*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 5 ప్రభాతవార్త:*</u> సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమర వీరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని ప్రజాపంథా మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్ పేర్కొన్నారు. అమవీరుల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కావిడగుండ గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో పుల్లన్న స్థూపం వద్ద జిల్లా నాయకులు కంగాల కల్లయ్య జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని దీనిపై ఎటువంటి న్యాయవిచారణ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారి సమాజాన్ని ఓడించి కార్మిక, కర్షక, కష్టజీవుల హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. భూస్వాముల, పెత్తం దారుల అణచివేతను ఓడించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కంగాల భూలక్ష్మి, పోతురాజు, గొంది లక్ష్మణరావు, వెంకటేష్, సైదమ్మ, నాగేశ్వరావు, పాపారావు, నీలిమ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదీన వనంలో వన సమారాధన

<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త:*</u> మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అతి పురాతన శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 10వ తేదీన కార్తీక వన సమారాధన నిర్వహించనున్నారు. 10వ వార్షికోత్సవం పురష్కరించుకొని 10వ తేదీ ఆదివారం ఈ కార్తీక వన సమారాధన జరుగుతుందని భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి అదిక సంఖ్యలో రావాలని కోరారు.

# భక్తి ప్రపక్తులతో నాగులచవితి



<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 05 ప్రభాతవార్త*</u> నాగులచవితి పర్వదినాన్ని అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మంగళవారం భక్తులు భక్తిప్రక్తులతో ఘనంగా జరుపుకున్నారు. దీంతో పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ క్రమంలో భక్తులు తలస్నానాలు ఆచరించి నాగేందస్వామికి ప్రీతిపాత్రమైన ఆవుపాలు, గ్రుడ్డు, ఇతర ప్రసాదాలను తయారు చేసి పుట్టల వద్దకు చేరుకున్నారు. కాగా పలువురు పుట్టల వద్ద బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో పుట్టల వద్ద పాలు పోసి పూజలు జరిపారు. స్థానిక శ్రీ శిరిడిసాయిబాబ దేవాలయం, డ్రైవర్స్‌కాలని ఇతర పొలాల్లో నెలకొని ఉన్న పుట్టల వద్ద, సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులు నాగేంద్రునికి ప్రత్యేక పూజలు జరిపి మొక్కుబడులను చెల్లించుకున్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి




*కారేపల్లి నవంబర్ 5ప్రభాతవార్త*

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీసుకొచ్చే పత్తిని ఎలాంటి షరతులు లేకుండా తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరు మధు అన్నారు సింగరేణి మండలం ఆ ప్పాయి గూడెం పంచాయితీ పరిధిలోగల శ్రీలక్ష్మి కోటక్ జిన్నింగ్ మిల్లు ముందు మంగళవారం న్యూ డెమోక్రసీ నేతలు ధర్నా నిర్వహించారు ఇల్లందు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఇరువురి ఎమ్మెల్యేలు సంయుక్తంగా సోమవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విషయం విధితమే అయితే పలువురు రైతులకు సంబంధించి తేమ శాతం అధికంగా ఉందని పత్తి కొనుగోలుకు నిరాకరించారు ఈ విషయమై సమాచారం తెలుసుకున్న న్యూ డెమోక్రసీ నాయకులు పత్తి రైతులకు న్యాయం జరగాలని కోరుతూ ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ నేత మాట్లాడుతూ వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు మంచు కురవడంతో పత్తిలో తేమశాతం అధికంగా ఉన్నదని సీసీఐ అధికారులు బయ్యర్లు నిరాకరించడం విచారకరమన్నారు ఈనెల పదవ తేదీ వరకు పత్తి కొనుగోలు చేయడం లేదని సంబంధిత సీసీఐ అధికారులు తెలపడం ఏమిటని ప్రశ్నించారు ఈ విషయమై జాయింట్ కలెక్టర్ ను ఫోన్లో సంప్రదించగా ఎలాంటి సర్క్యులర్ జారీ చేయలేదని తెలిపినట్లు పేర్కొన్నారు వాస్తవానికి దళారీ వ్యాపారులకు మేలు జరిగే విధంగా ప్రస్తుత విధానం కొనసాగుతుందని అన్నారు రైతులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమాల ద్వారా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ప్రభుత్వం ప్రకటించిన పత్తి మద్దతు ధర 7521 రూపాయలకు పత్తి కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు కొనుగోలు కేంద్రాల యాజమాన్యాలు, దళారులతో కుమ్మక్కయి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే రైతు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేదంటే కొనుగోలు కేంద్రాల ముందు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్దకు మండల అధికారులు ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలని అధికారుల పర్యవేక్షణ ఆధారంగా పంటను కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం కాకుండా గ్రామాల్లోఎలాంటి నిబంధనలు లేకుండా దళారులు యదేచ్చగా తమ వ్యాపారాలను నాయకుల, అధికారుల అండదండలతో కొనసాగిస్తున్నారని అధికారులు తెలిసి కూడా పట్టించుకోవడం లేదనీ ఆయన ఆరోపించారు. ఇకనైనా కొనుగోలు కేంద్రాల యాజమాన్యాలు అధికారులు తీరు మార్చుకొని రైతులకు మేలు చేసే విధంగా ప్రతి పంటను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు వై ప్రకాష్ చింత రజిత ఎనగంటి చిరంజీవి మస్తాన్ నరసింహారావు చంటి తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి

*కారేపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండో ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీన శంషాబాద్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం ల యూనియన్ ( ఏఐటీయూసీ) ప్రధమ మహాసభల గోడపత్రికను కారేపల్లి లో మంగళవారం ఆవిష్కరించారు వారు ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగాకాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నామని ఏ ప్రభుత్వము పట్టించుకోలేదన్నారు ప్రభుత్వాలు మారుతున్నప్పటికిని తమ జీవితాల్లో మాత్రం ఎటు వంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని మరి కొంతమంది రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చినవారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగి గానే పదవి విమరణనో లేక మరణం తోనే ముగుస్తుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి పని చేసే తమకు ఎటువంటి హెల్త్ కార్డు లేదన్నారు. వాస్తవానికి రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు తమ జీతం చాలా తక్కువగా ఉంటుందని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు 52000 రావాల్సిన తమకు 27,000 వస్తుందన్నారు. ఆ వచ్చే 27000 లలో రికార్డులకు , ఉద్యోగంలోని ఇతర ఖర్చులకు పదివేలకు పైగా హెచ్చించాల్సి వస్తుందన్నారు. మా జీతాన్ని చూపించి మాలో కొంతమందికి రేషన్ కార్డు తొలగించారని తద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా మాకు ఉపయోగపడటం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసే మాకు ఏ ప్రభుత్వం కూడా కనీసం హెల్త్ కార్డు కూడా ఇవ్వలేని దారుణమైన స్థితిలో మేమున్నామని వారు వాపోయారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిరవధిక సమ్మె నిర్వహించినప్పుడు మా సమస్యల పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ ఆ హామీలను వరకు నెరవేర్చ లేదన్నారు. ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎలైట్ హోటల్ నందు జరిగే రాష్ట్ర ప్రధమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి కార్యక్రమాల రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, కల్పనా,నరసమ్మ, లీలబాయ్, కోటమ్మ, విజయకుమారి, విజయకుమారి, నాగమణి, అనిత, విజయలక్ష్మి, చంద్రకళ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు..

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

*కారేపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త*

దేశంలో అన్ని వర్గాల ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని కార్మిక చట్టాలపై కక్షపూరిత విధానాలను అనుసరిస్తుందని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సింగరేణి మండలం మాదారం మంగళ తండ గోవింద తండా గ్రామాలలో అమరవీరులు కామ్రేడ్ తుమ్మలపల్లి హనుమంతరావు షేక్ బిక్కుమియా ధారావత్ కసన కాలియా స్థూపాలపై జెండాలు ఎగరవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగామండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం అసమానతలు లేని సమ సమాజ స్థాపన ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు 1969 నుండి నేటి వరకు రాజ్య హింస బూటకపోయిన కౌంటర్లు భూస్వాముల గుండాల చేతిలో 15,000 మంది విప్లవకారులు వీరులు వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. వారి త్యాగాలతో దున్నేవానికి భూమి కావాలని లక్ష్యంతో 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి వాటి పట్టా హక్కులు సాధించి పేద ప్రజలకు పంచడం జరిగిందని పేర్కొన్నారు. కార్మిక కర్షక ఉద్యోగ మహిళ యువజన హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ అటవీక్కుల చట్టం పీసా చట్టం హక్కులను నిర్వీర్యం చేసి నలభై నాలుగు కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి అన్ని వర్గాల పేద ప్రజలను నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్ కావేటి నాగేశ్వరరావు గడ్డం వెంకన్న ఎర్రయ్య సతీషు ప్రసాదు వీరు నరసింహారావు భద్రమ్మ నరేష్ అంజి తావూరియా పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన నాగుల చవితి

*కారేపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త*



సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుల చవితి [illegible] నిర్వహించారుమండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో అనేక దేవాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. మండల కేంద్రమైన కారేపల్లి లో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో వేకువ జామునే భక్తులు, గృహిణులు నాగులమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు పలు గ్రామాల సమీపం లో ఉన్న పుట్టల వద్ద ఆవుపాలతో నాగేంద్రుడికి ఇష్టపూర్వకమైన ప్రసాదాలను జారవిడిచారు. ఈ సందర్భం గా పుట్టలపై అందమైన ముగ్గులు వేసి పుష్పాలతో పుట్టలను అలంకరించారు. ఆవు పాలతో చలిమి డి, నువ్వులతో తయారుచేసిన మిఠాయి, కోడిగుడ్డు, వడ పప్పు, క్షీరాన్నం తదితర ప్రసాదాలను పుట్టకలుగుల్లో ఆవు పాలతో చల్లంగా చూడమ్మ తల్లి నాగులమ్మ, పాడిపంటలు సక్రమంగా పండాలని దీవించమ్మ, సకల జను లు సుఖశాంతులతో ఉండాలని ఆశీర్వదించమని భక్తులు వేడుకున్నారు.

# వైభవంగా నాగులచవితి వేడుకలు





*కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:*

కార్తీకమాసం చతుర్ది నాడు వచ్చే నాగులచవితి వేడుకలను కామేపల్లి మండలంలో మహిళలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో మంగళవారం జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు పాము పుట్టల వద్దకు చేరుకొని పూజలు చేసి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలు సమర్పించారు.వ్యవసాయ పనులలో చేలు పంట పొలాల్లో పడక తొక్కితే పగవాడిని కాదని అనుకో... నడుము తొక్కితే నా వాడు అనుకో... నాకు నువ్వు ఎదరు పడవద్దు.. నీకు నేను ఎదురుపడనంటూ తమకు ఏలాంటి హాని చేకూర్చవద్దని నాగదేవతకు మొక్కుకున్నారు. అనంతరం స్దానిక శివాలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.గోపాలపురం బీసీ కాలనీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆల్ల రాము కళ్యాణి దంపతులతో పాటు స్థానికుల సహకారంతో నాగు పుట్టకు చుట్టూ ప్రహరీ ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి సౌకర్యంగా షెడ్ ఏర్పాటు చేయటంతో అందరూ వారిని అభినందించారు.ఈ వేడుకలలో గుడివాడ శ్రీనివాసరావు, అద్దంకి సత్యనారాయణ, దుంపటి జోగమ్మ, ఎలగందుల అశోక్, అజ్మీర లక్మ,అజ్మీర మంగీలాల్,జి.పద్మ,200ల మంది మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలి




*ఎర్రుపాలెం, నవంబర్ 5, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే గర్భిణీలు ప్రసవాలు చేయించుకోవాలని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ సూచించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశుసంరక్షణలో భాగంగా గర్భిణీలను 12వారాల్లోపు గుర్తించి వారికి రిజిస్ట్రేషన్ చేయించి సరైన సమయంలో వారికి టీకాలు ఇప్పించాలని సూచించారు. ఆశకార్యకర్తలు గర్భిణీలు ప్రసవానికి బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సదాశివరావు, కె.వెంకటేశ్వరరావు, వేణుగోపాల్, లతాశ్రీ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవతి వేడుకలు

*మధిరరూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నాగులచవతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దెందుకూరు గ్రామంలోని నాగేంద్రస్వామి పుట్ట వద్ద భక్తులు తెల్లవారుజామునే పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తొండలగోపారం గ్రామంలోని నాగమ్మ దేవాలయంలో కూడా పలువురు దంపతులు పుట్ట వద్ద పాలు పోశారు. నాగులచవతి పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాల్లోని నాగమ్మ దేవాలయాల్లో సందడి నెలకొంది.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

*మధిరరూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో కనకదుర్గా కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ రాంబాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోనే పత్తిని విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, కాటన్ మిల్లు నిర్వాహకులు సురేష్, నాగరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# సత్తుపల్లి డిపో రాష్ట్రంలో ఆదర్శంగా ఉంది

## రీజినల్ మేనేజర్ సరి రాం

సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త

సత్తుపల్లి డిపో రాష్ట్రంలోని అన్ని డిపోలకు ఆదర్శంగా ఉందని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రాం అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో జరిగిన ఉత్తమ డిపో సన్మాన కార్యక్రమము లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిబద్ధత క్రమశిక్షణతోనే ఉత్తమ డిపో సాధించడం సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో నిబద్ధత ప్రకారం పని చేసుకుంటూ వెళితే ఎలాంటి విజయాలైన సాధించవచ్చునని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటి ఉత్తమ డిపో



అవార్డు సత్తుపల్లి డిపోకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ఉత్తమ డిపో అవార్డు అందుకోవడం సామాన్యమైన విషయం కాదని దీనికి ఎంతో కృషి పట్టుదల అవసరమని అందుకు సత్తుపల్లి డిపో ఉద్యోగులు ప్రత్యేక శ్రద్ధతో ఉత్తమ డిపో అవార్డు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డిపోకు వచ్చిన 3 లక్షల క్యాష్ అవార్డుతో ఉద్యోగులందరికీ బహుమతులనుకొని అందజేశారు. రెండు పర్యాయాలు ఉత్తమ డిపో అవార్డు సాధించడానికి కృషి చేసిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గారిని సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. డిప్యూటీ ఆర్ ఎం ఓ పవిత్ర మేడం మాట్లాడుతూ ఉద్యోగుల కృషి ఆనిర్వచనీయమని, వారి ఉత్తమ సేవల వలనే ఉత్తమ డిపో అవార్డు సాధ్యమైనదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సరి రాం తో పాటు , డిప్యూటీ ఆర్ ఎం ఓ పవిత్ర, డిప్యూటీ ఆర్ ఎం మెకానిక్ భవాని ప్రసాద్, మధిర ఖమ్మం కొత్తగూడెం మణుగూరు డిపో మేనేజర్లు, మరియు అసిస్టెంట్ మేనేజర్లు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి గిరిజనులను ఆదుకోండి..



సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త

గత పది సంవత్సరాలుగా ఇళ్ల కోసం పేదలు ఎదురు చూస్తున్నారని ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆశతో ఉన్నారని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని... గతంలో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పేదలను మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు సత్తుపల్లి మండలం చెరుకుపల్లి లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల ఇల్లు లేక వర్షం వస్తే అనేక రకాలు ఇబ్బందులు పడుతూ ఎండకు ఎండుతూ వానకు తడిస్తే ఇబ్బంది పడుతున్నారని గత ప్రభుత్వం ఇల్లు ఇస్తామని పేదలను ఇదిగో అదిగో అంటూ పది సంవత్సరాలు కాలం వెల్ల తీసి మోసం చేసిందని ఆయన ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం లో గతంలో వేలాది మందికి నియోజకవర్గంలో ఇల్లు వచ్చాయని మళ్లీ వీళ్ళ కోసం పేదలు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే అర్హులైన వారందరికీ వారి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కెసిఆర్ ప్రభుత్వం పేదలో గత 30 సంవత్సరాలుగా మూడుసార్లు చేసుకున్న భూములను అక్రమంగా లాక్కొని వారు ఇబ్బందులుపాలు చేసిందని చెరుకుపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలి ఇచ్చి గిరిజనులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య చెరుకుపల్లి నాయకులు తాటి కుమారి గడ్డం రాజులు తాటి రాజులు తాటి చిన్న వీరభద్రం దాటిన నాగేంద్ర నాయకులు తారబోయిన రాజమ్మ తిరుపతమ్మ గడ్డం లక్ష్మి కూరం మహేష్ మహాలక్ష్మి చంటి శ్రావణి సారిక సీతారాములు తాటిరత్తమ్మ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని కొండాయిగూడెం సొసైటీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 9గంటలకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు.అదే విధంగా కొత్తలింగాల పాత సొసైటీ ఆఫీస్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 10గంటలకు ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలంగాణ అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అతిథిగా పాల్గొంటారని తెలిపారు.కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులను ఉద్దేశించి వారు ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల రైతులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వేంసూరులో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



వేంసూరు నవంబర్ 5 ప్రభాతవార్త...

వేంసూరు మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేని పేదలు సుమారు 500 మంది ఉన్నారని ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు.వేంసూర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన వేంసూర్ లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలకు చెందినటువంటి వందలాది మంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఇల్లు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తామని స్థలాలు ఇస్తామని పది సంవత్సరాలు పాటు ఇదిగో అదిగో అంటూ కాలం వెళ్ళ తీసిందని మండల కేంద్రంలో కొద్దిమందికి మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారని ఇంకా వందలాది మంది ఇళ్లు లేని స్థలాలు లేని పేదలు నిరుపేదలు ఉన్నారని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇళ్లు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇళ్ల స్థలాల కోసం ఇళ్ల కోసం పేదలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని అయినా గత ప్రభుత్వం పేదలను విస్మరించిందని ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బికేఎంయు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు రామలక్ష్మి,మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ నాయకులు షేక్.రంజాన్ బి, షేక్.లాల్ మహమ్మద్, ఎస్ కె.హమీద్ ,వ్యవసాయ కార్మిక సంఘం వేంసూర్ మండల కార్యదర్శి కిన్నెర.మారయ్య ,రావి నారాయణరావు,అధ్యక్షులు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు అంజమ్మ,భాగ్యమ్మ ,లక్ష్మయ్య మహాలక్ష్మి వరలక్ష్మి జయలక్ష్మి సాయిబాబా చెల్లెమ్మ, ఆదిలక్ష్మి వెంకటరమణ పద్మ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం ఆవరణంలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, నవంబర్ 5 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి శివాలయం ఆవరణంలో మంచినీటి బోరుకు మంగళవారం మరమ్మత్తు పనులు నిర్వహించారు. పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలోబోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ రిపేర్ పనులు నిర్వహించారు.దీంతో ఇక్కడ భక్తులకు నీటి సమస్య తొలగిపోయింది .పంచాయితీ సిబ్బంది మరమ్మత్తు పనుల్లో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు రషీద్ మృతి

సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాత వార్త



సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి రషీద్ హైదరాబాదులోని హాస్పటల్లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు కాంగ్రెస్ పార్టీలో సురుకైన నాయకుడిగా పార్టీ కోసం పనిచేసిన రసీదు అకాల మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్అన్నారు పట్టణంలోని మసీదు రోడ్లో ఆయన నివాస గృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి విజయకుమార్ మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబీకులకు సానుభూతి తెలిపారు డాక్టర్ మట్ట తోపాటు కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు ఎండి కమల్ పాషా గ్రాండ్ మోలాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆయనకి సంతాపం తెలిపారు

## మండలపాడులో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుబల్లి, నవంబర్ 5 ప్రభాత వార్త

రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం మండాలపాడులో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి ,తిలీది వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ నాయుకులు ,తివీ,తిశిలీ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఆక్రమణలకు గురవుతున్న పచ్చ గన్నేరు చెరువు



సత్తుపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఏంసూరు గ్రామం లో ఉన్న పచ్చ గన్నేరు చెరువు ఆక్రమణ గురవుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు ఏంసూరు మండలంలో సాగునీరు లేక రైతుల ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గతంలో ఎన్టీఆర్ కాలువ ద్వారా ఈ ప్రాంతానికి బే తుపల్లి నుంచి నీటిని సరఫరా చేశారు ఎన్టీఆర్ కాలువ నిర్మాణం మూలంగా ఈ చెరువు రెండు భాగాలుగా విడిపోయింది తద్వారా ఈ చెరువులోకి నీరు తక్కువగా రావటంతో ఆయకట్టు రైతులకు నీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నాము ఇదే గాక ఈ చెరువు దాదాపువిస్తీర్ణం 15 ఎకరాలు ఉండాల్సిందే కొంత మంది ఆక్రమించుకోవడం మూలంగా ఈ చెరువు విస్తీర్ణం కూడా తగ్గిపోయింది సంబంధిత అధికారులు చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేసి చెరువు యొక్క హద్దుల్ని ఏర్పాటు చేసి ఆక్రమణలకు గురికాకుండా హాయ్ కట్టురైతులకు సాగునీరు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ కార్యాలయంలో తెలుగు రైతు నాయకుడు బొంతు భాస్కర రావు తో పాటు పలువురు రైతులు పాల్గొని వినతిపత్రం ఇవ్వటం జరిగింది

## యూటీఎఫ్‌మండల నూతన కార్యవర్గం

కూసుమంచి, నవంబర్5 (ప్రభాతవార్త) :

టీఎస్ యూటీఎఫ్ కూసుమంచి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చిలకల శ్రీనివాసరావు, మండవ నర్స య్యను ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా చిలకల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా మండవ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మండల మహాసభలో విద్యా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ యుటిఎఫ్ ముందు ఉంటుందని అటువంటి సంఘంలో సభ్యులుగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం జరిగిన మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరాజు, నాగలక్ష్మి, కోశాధికారిగా బాబురావు, ఆడిటర్ గా శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శిగా పద్మ లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రాబోయే సంవత్సరకాలం లో విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కల్లూరు నవంబర్ 05(ప్రభాత వార్త)

చెన్నూరు సొసైటీ పరిధిలోని లింగాల గ్రామం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, బోనస్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తాలు, తేమ, మట్టి పెల్లలు లేకుండా ఉండాలని, ధాన్యాన్ని మిషన్ ప్రకారం ఏఈఓ లు చూసి నిర్ణయిస్తారని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్తుపల్లి ఏఎంసీ కి పంపిస్తారని ఏవో రూప అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ సురేష్, ఏవో రూప, సీఈవో మురళి, సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కర్ రావు, దేవరపల్లి వెంకట్రావు, మద్దినేని లోకేశ్వరరావు, మొటూరి పుల్లయ్య ఏపూరి సాంబ, సంగెపు శివ, భాస్కరరావు రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్రకుటుంబ సర్వేను విజయవంతం చేయండి

కూసుమంచి, నవంబర్5 (ప్రభాతవార్త) :

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య విజ్ఞప్తి చేశారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్న ఈ సర్వేకు ప్రజలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా సర్వేకు కావలసిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, భూమి పట్టా పాస్ బుక్కులు చూపించి సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు.

అలాగే తెలిసినవారు, ఇతర గ్రామాలకు వెళ్ళిన వారికి, వలస వెళ్లిన వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రణాళిక ప్రకారం చేసే ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ సర్వే వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కులగణనతో పాటు సమగ్ర సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటుందని, ప్రభుత్వం అమలు చేసే పథకాలను అర్హులైన పేదలకు అందించడం, ఉద్యోగాల్లో, ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయొచ్చన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రజలు జయప్రదం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లిలో విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన ఎన్యుమరేటర్‌లు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్ళి సర్వే జరుపుతారని ఆయన అన్నారు. ఈ సర్వేకు గాను ప్రధానంగా కావలసినవి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, భూమి పట్టాపాసు పుస్తకాలు ఉండాలని, సర్వే కోసం ఇంటికి వచ్చినఎన్యుమరేటర్‌లకు ప్రజలు సమాచారం ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

## వేరుశనగలో లద్దెపురుగు నివారణకు చర్యలు చేపట్టండి



కూసుమంచి, నవంబర్5 (ప్రభాతవార్త) :

వేరుశనగలో లద్దెపురుగును గమనించడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య అన్నారు. మంగళవారం కూసుమంచి మండలంలోని సంధ్యతండ, లాల్సింగ్ తండ, గైగొల్లపల్లి గ్రామాలలో వేరుశనగ, ప్రత్తి, మిర్చి, వరి పంటలను ఆయన ఏవో రామడుగు వాణి, రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగలో లద్దెపురుగును గమనించడం జరిగిందని నివారణకు నోవల్యూరాన్ 200 మి.లీ లేదా ఫ్లుబెండమైడ్ 40 మీ. లి. 200 మీటర్ల నీటిలో కలిపి ఎకరానికి సరిపడా పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విషపు యెర్రలను వాడటం వల్ల కూడా ఈ లద్దె పురుగును నివారించవచ్చని సూచించారు. విషపు ఎర తయారీకి ఐదు కేజీల తవుడు, అరకేజీ బెల్లం, 500 గ్రాములు మోనోక్రోటోఫాస్ మందును కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం వేళలో చల్లడం వల్ల లద్దె పురుగు తీవ్రత అధికంగా ఉన్నప్పుడు నివారించవచ్చని సూచించారు. అనంతరం ప్రత్తి, మిర్చి, వరి పంటలను సందర్శించారు. చీడపీడలను గమనించిన వెంటనే రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి మానస, రైతులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు సహకరించండి... మున్నూరు కాపులు అందరూ సర్వేలో నమోదు చేసుకోండి

### సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల పిలుపు....

ఖమ్మం, నవంబర్ 5, (ప్రభాతవార్త):

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బుధవారం నుంచి జరగనున్న బీసీ జనగణలో తమ కులాన్ని విధిగా మున్నూరుకాపు కులస్థులైన వారు నమోదు చేయించుకోవాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ మంగళవారం ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఈ కుల గణన ఎంతో ముఖ్యమైనది అయినందున మున్నూరుకాపులు అందరూ ఏ ఒక్కరు మర్చిపోకుండా నమోదు చేయించుకోవాలని మున్నూరుకాపు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కుల గణన కోసం ఇండ్ల వద్దకు వచ్చే సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే ఈ కులగణన వల్ల పాలకవర్గం అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లలో అవకాశం లభిస్తోందని వారు కోరారు. ఉమ్మడి జిల్లాలో మున్నూరు కాపుల జనాభా, విద్యార్థులు, యువకులు, వయోజనాల మున్నూరుకాపుల శాతం తెలిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన పదవుల్లో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, విద్యతో ఇతర అంశాలలో ప్రాధాన్యత ఉంటోంది కనుక మున్నూరు కాపులు అందరూ తప్పనిసరిగా సర్వేలో నమోదు చేయించుకోవాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకులగాంధీ, రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్త సీతారాములు తదితరులు విజ్ఞప్తి చేశారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## మండల టిపిటిఎఫ్ నూతన కమిటి అధ్యక్ష,కార్యదర్శులుగా గోవిందరావు, రామారావు ఎన్నిక





నేలకొండపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):

టిపిటిఎఫ్ నేలకొండపల్లి మండల శాఖ నూతన కమిటి అధ్యక్షుడుగా టి.గోవిందరావు, ప్రధాన కార్యదర్శిగా బి.రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం నేలకొండపల్లి మండల టిపిటిఫ్ కమిటి జనరల్ కౌన్సిల్ సమావేశం స్థానిక పాత వికాస స్కూల్ పివిమ్మార్ ట్రస్టు భవనం నందు అధ్యక్షుడు టి.గోవిందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ మండలశాఖ కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికైన మండల టిపిటిఎఫ్ నూతన కమిటి అధ్యక్ష,కార్యదర్శులు టి.గోవిందరావు, బి.రామారావు మాట్లాడుతూ తమ పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించినందుకు గాను అకితభావంతో పని చేస్తూ సంఘం అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల మధ్య స్వేచ్ఛాపూరిత వాతావరణంను నెలకొల్పేందుకు కృషి చేస్తామని వారు చెప్పారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంఇవో బి.చలపతిరావులను టిపిటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతేకాక, నేలకొండపల్లి మండలం లోని పని చేసి ఇతర మండలాలకు బదిలీ పై వెళ్ళిన టిపిటిఎఫ్ సంఘంకు చెందిన ఉపాధ్యాయులను కూడా వారు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంకు టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.వెంగళరావు, ఎన్నికల పరిశీలకులుగా జి.మల్లయ్య హాజరైనారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు విజయ, టి.వెంకటరావు, జిల్లా కౌన్సిలర్ శంకర్ సురేష్‌కుమార్, వెంకన్న, నాగులమీర, రామారావు, జ్యోతి, లెనిన్, భాగ్యలక్ష్మి, చీనా, వాణిశ్రీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు



నేలకొండపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):

నాగులచవితి పర్వదినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి గ్రామం నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బస్టాండ్ వద్ద గల పాముల పుట్టలో పాలు పోసారు. పాముల పుట్ట వద్ద పసుపు, కుంకుమ చల్లి అగరొత్తులు, దీపాలు వెలిగించి మహిళలు పూజలు చేసారు. కొందరు మహిళలు తమ చిన్నపిల్లలకు చెవులు కుట్టించారు. అలాగే, నాగులచవితి పండుగను పురస్కరించుకుని వివిధ దేవాలయాలను మహిళా భక్తులు సందర్శించి పూజలు చేసారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



# యువత జీవనోపాధి పెంపొందించుకోవాలి

## వైటీసీను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం, 05 నవంబర్, ప్రభాతవార్త :**

నిరుద్యోగులైన గిరిజన యువతులు స్వయం ఉపాధి కొరకు అందిస్తున్న శిక్షణను సక్రమంగా నేర్చుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో టైలరింగ్ నందు ఉచిత శిక్షణ తీసుకుంటున్న శిక్షణ కేంద్రాన్ని ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. శిక్షణ కేంద్రంలో యువతులకు అందుచున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పై చదువులు చదివి ఇంటి పట్టునే ఖాళీగా ఉండకుండా జీవనోపాధికి సంబంధించిన ఇటువంటి శిక్షణలు తీసుకొని తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన అన్నారు. ఈ గిరిజన యువతులకు అక్టోబర్ 26 నుండి నవంబర్ 26 వరకు 30 రోజులపాటు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ సమయంలో ఉచిత భోజన వసతి కల్పిస్తున్నామని, శిక్షణ తర్వాత శిక్షణ తీసుకున్న యువతులకు టూల్ కిట్ తో పాటు వారి వారి బ్యాంకు శాఖలకు ముద్ర లోన్ కోసం సిఫార్సు చేయడం జరుగుతుందని, టైలరింగ్ శిక్షణను 35 మంది యువతులు చాలా చక్కగా నేర్చుకుంటున్నారని, రీసెట్స్ శిక్షణా సంస్థ డైరెక్టర్ పి. చంద్రశేఖర్ కలెక్టర్కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కోర్స్ కోఆర్డినేటర్ వహీద్ పాషా, ట్రైనర్ విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలి

## పంట భూములలో కరెంట్ సౌకర్యం కల్పించండి

### ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం 05 నవంబర్, ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజన రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నందున, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడానికి తప్పనిసరి పంట భూములలో కరెంటు సౌకర్యం కల్పిస్తే రెండు పంటలు పండించుకొని జీవనాధారం పెంపొందించుకుంటారని అందుకు ఫారెస్ట్ విద్యుత్ శాఖ అధికారులు సహకారంతో పంట భూములలో కరెంటు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఫారెస్ట్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో ఆదివాసి గిరిజన గ్రామాలలోని పోడు పట్టా కలిగిన రైతుల వ్యవసాయ భూములలో విద్యుత్ మోటార్లకు కరెంటు సౌకర్యం కల్పించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలోని రైతులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ ద్వారా వ్యవసాయ భూములకు పోడు పట్టాలని అందించడం జరిగిందని కానీ పంట భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి గిరిజన రైతుల నుండి విరివిగా దరఖాస్తులు వస్తున్నందున వారికి విద్యుత్ శాఖ, ఫారెస్ట్ శాఖ వారు సంయుక్తంగా వారి పంట పొలాల్లోనే రైతుల సమక్షంలో జాయింట్ సర్వే చేసి ఎవరికి ఇబ్బందులు కలగకుండా గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం కల్పిస్తే సమస్య అనేది ఉండదని, అందుకు సర్వే సమయంలో తప్పనిసరిగా నిష్ణాతులైన ఫారెస్ట్ సిబ్బందిని మరియు విద్యుత్ శాఖ సిబ్బందిని పంపించి పగడ్బందీగా సర్వే జరిపించాలని అన్నారు. గిరిజన రైతులకు కరెంటు మోటార్లు ఇవ్వడానికి ఎన్జీవోస్ ముందుకు వస్తున్నారని రైతులకు కూడా కరెంటు సౌకర్యం కోసం సబ్సిడీపై విద్యుత్ శాఖ వారు కనెక్షన్ ఇవ్వడానికి ముందుకొస్తున్నందున తప్పనిసరిగా రైతుల యొక్క సమస్యలను తీర్చే విధంగా ఫారెస్ట్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇకనుండి గిరిజనుల నుండి కరెంటు సౌకర్యం కోసం తీసుకునే దరఖాస్తులు ముందుగానే ఫారెస్ట్ వారి అభ్యంతరము



లేకుండా ఇక్కడే అన్ని విధాల సర్వే జరిపి పంపిస్తామని అన్నారు. కరెంట్ కనెక్షన్ ఇచ్చిన తర్వాత పోడు పట్టాగలిగిన రైతులు ఫారెస్ట్ లో ఉన్న జంతువులకు ఎటువంటి హాని కలగకుండా వారికి తప్పనిసరిగా అవగాహన కల్పిస్తామని, ఎవరైనా రైతులు నిబంధనలు అతిక్రమించి కరెంటు కంచెలు వేయడం వంటి పనులు చేస్తే పోడు పట్టాలను రద్దు చేస్తామని ఆయన అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలో టూరిజం డెవలప్మెంట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తున్నందున సంబంధిత ఫారెస్ట్ అధికారులు సహకారం అందిస్తే తప్పనిసరిగా టూరిజం అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేద్దామని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, సంబంధిత ఎఫ్ ఆర్ వో లు, డీఎఫ్వోలు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడులతోనే అధిక లాభాలు

## మట్టితో అందమైన బొమ్మరిల్లు నిర్మాణం చేయవచ్చు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాచలం, 05 నవంబర్, ప్రభాతవార్త :**



తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడానికి సేంద్రియ ఎరువులతో పంటలు పండించుకొని అధిక దిగుబడులు ఎలా పొందుతామో అలాగే మన గ్రామాలలో మనం జీవించడానికి పది కాలాలపాటు సురక్షితంగా ఉండేలా మనం కట్టుకునే ఇంటి నిర్మాణ విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని సహజంగా మన గ్రామంలో దొరికే వనరులతో మట్టితో అందమైన బొమ్మరిల్లు వంటి ఇల్లు కట్టుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా, మంచి మన్నిక కలిగిన నిర్మాణాల గురించి రమ్మిడి ఎర్త్ ఫౌండేషన్ మరియు సిఎస్సిబి పద్ధతులతో ఏ విధంగా మనకు కావాల్సిన ఇంటి నిర్మాణాల శిక్షణా కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోనీ గిరిజనులు ఆచార వ్యవహారాలు సంస్క ృతి సాంప్రదాయాలతో పాటు ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా పది కాలాలపాటు జీవించవచ్చని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని హాని కలిగించే సిమెంటు ఇసుక లాంటి వాటిని తగ్గించి మన గ్రామంలో సహజంగా దొరికే మట్టి, రాళ్లు కలిపి సమపాళ్లల్లో ఇటుకలు తయారు చేసుకొని తక్కువ పెట్టుబడితో పాఠశాలల్లోని ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, డైనింగ్ హాల్స్ ,అంగన్వాడి సెంటర్లు, జిపిఎస్ పాఠశాలలో నిర్మాణాలు చేపట్టడానికి ఈ శిక్షణ ఆదివాసి గిరిజనులకు ఎంతో ఉపకరిస్తుందని, తప్పనిసరిగా ఈ రెండు రోజుల శిక్షణను శ్రద్ధగా విని తెలుసుకొని మీయొక్క గ్రామాలలో అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఇటుకలు ఏ విధంగా తయారు చేయాలో ప్రాక్టికల్ గా శిక్షణకు వచ్చిన వారి చేత జిల్లా కలెక్టర్, పిఓ సమక్షంలో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విద్యా చందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, శిక్షకుడు సుధాకర్ వివిధ మండలాల నుంచి వచ్చిన ఏఈలు, డిఇలు, టీచర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎన్ఆర్ఈజీఎస్, ఐకెపి ఏపీఎంలు, తాపీ మేస్త్రీలు, గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల క్రీడాకారులపై అణచివేత ధోరణి

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నో త్యాగాలు లాంటివి చేసి క్రీడలో రాణించడానికి ఒక గమ్యానికి చేరువై చివరకు ఎంపికలో పారదర్శకత లోపించడంతో ఆ క్రీడాకారులు మనోవేధనకు గురై దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అవమానంగా భావించి అఘాయిత్యాలకు పాల్పడడం, ఎవరికి చెప్పుకోలేక తమలో తామే కుమిలిపోయిన క్రీడాకారులు ఎందరో... అందులోని ఆదివాసీ బిడ్డల పరిస్థితి వర్ణనాతీతం. వారు సాధన చేయడానికి సరైన సౌకర్యాలు లేక, పరిజ్ఞానంపై అవగాహన లేక కేవలం కష్టమే శరణ్యం అంటూ మొక్కవోని దీక్షతో కష్టపడి క్రీడల్లో రాణించినా చివరికి పలువురి చేతివాటానికి బలవుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. తాజాగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ క్రీడాకారుడికి దాదాపు ఇటువంటి ఘటననే వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే ..

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి మర్కోడు పంచాయతీలో బోడాయికుంట గ్రామానికి చెందిన ఏడుళ్ల భాస్కర్, సుమిత్ర దంపతుల కుమారుడు భాను ప్రతిభ గల క్రీడాకారుడు. ఇతడు 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు తన స్వగ్రామంలో బోడాయికుంట గ్రామంలో చదువు పూర్తి చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెంలోని తెలంగాణ గురుకుల సఫ్టైయర్ క్రాస్‌లో ఉన్నటువంటి గురుకులంలో 5వ తరగతి నుంచి చదువును అభ్యసిస్తున్నాడు. మొదటి నుంచే అతి చిన్న వయస్సు నుండి ఆటపాటలంటే మక్కువ ఉన్న ఈ భాను జిల్లాలో అతి మారుమూల మండలమైన ఆదివాసి గ్రామానికి




చెందిన ఆదివాసి గిరిజనుల బిడ్డ.

**-పలు క్రీడల్లో విజయబావుటా**

8వ తరగతిలో 2022 జార్ఖండ్‌లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ ఫోర్టీన్ విభాగంలో ఖోఖో జాతీయ స్థాయి పోటీలలో సెకండ్ ప్లేస్‌లో ఘన విజయం సాధించడం జరిగింది.అంతటితో ఆగకుండా 2023 తొమ్మిదో తరగతి స్టేట్మెంట్ గేమ్ నిజామాబాద్ అసోసియేషన్ విభాగంలో రెండవ స్థానంలో ఘన విజయం సాధించి విజయబావుటా ఎగురవేశారు. అదేవిధంగా 10వ తరగతిలో భద్రాద్రి జిల్లాలో ఖమ్మం జిల్లాలో వాలీబాల్ గెలుపొంది స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో అక్టోబర్ 18 రాష్ట్ర స్థాయి పోటీలలో మంచిరాల పెద్దపల్లిలో జరిగే వాలీబాల్ పోటీలలో జెర్సీ నెంబర్ 9 కెప్టెన్ సెలక్షన్ చేసి అక్టోబర్ 27,28,29 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలలో ఘన విజయం సాధించాడు.

దీంతో జాతీయ స్థాయి క్రీడల ఎంపికకు లాంఛనమే అంటూ పలువురు సైతం పేర్కొన్నారు. కానీ జాతీయ స్థాయి క్రీడలకు వేరే క్రీడాకారులు ఎంపిక కావడంతో దరిదాపు అందరూ విస్మయానికి గురయ్యారు. అనుభవం లేని క్రీడాకారులు ఎంపికవ్వడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లే విద్యార్థులను వెళ్ళనివ్వకుండా ఎలాంటి ఆటలు, ఎలాంటి పోటీలలో గెలవని క్రీడాకారులను ఎంపిక చేసి పంపీయడంపై చాలా బాధాకరమైన విషయమని కలత చెందారు. భాను వంటి ప్రతిభ గల క్రీడాకారుడికి తీవ్ర అన్యాయం జరిగిందని గురుకుల పాఠశాల తిరుమలాయపాలెం పీటీ అత్తిరాం, తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎస్‌జిఎఫ్ స్టేట్ వాలీబాల్ అధికారులు, స్పోర్ట్స్ అధికారులు విచారణ జరిపించి న్యాయం చేసే విధంగా డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా క్రీడాకారుడు భాను రాసిన లేఖలో కావాలనే తన టీం కోచ్‌లు తమ పిల్లలను జాతీయ స్థాయి ఎంపికలకు పంపడానికి పైరవీలు చేశారని పేర్కొనడంతో మరిన్ని అనుమానాలకు తావించింది.

**-తక్షణమే ఐటిడిఏ పీవో జోక్యం చేసుకోవాలి**

**-ఆదివాసీ సంఘాలు**

ఆదివాసీ క్రీడాకారులకు ఇటువంటి సంఘటనలు కొత్తేమీ కాదని, ఎన్ని పోరాటాలు చేసిన కానీ మరలా పునరావృతం అవుతూనే ఉన్నాయని పలు ఆదివాసీ సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఆదివాసీ విద్యార్థుల క్రీడాభివృద్ధికి పెద్దపీటను వేస్తూ క్రీడాపాఠశాలలు కిన్నెరసాని (బాలురు), కచెన్‌పల్లిలో (బాలికలు) నెలకొల్పి శిక్షణ అందిస్తున్నారని ఆనందించాలో, ఇటువంటి ఘటనలు చూసి బాధపడాలో అర్థం కావడం ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్వార్థపరులు ఆదివాసీలను అణగదొక్కాలనే లక్ష్యంతో ఆదివాసీల అమాయకత్వాన్ని అలుసగా తీసుకుని ఇటువంటి చేష్టలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. ఆళ్ళపల్లి మండలం ఉమ్మడి మర్కోడు పంచాయతీలో బోడాయికుంట గ్రామానికి చెందిన క్రీడాకారుడికి భానుకు జరిగిన అన్యాయం మరింత బాధించిందని, తక్షణమే సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకుని సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏసిబీ అధికారులకు చిక్కిన లంచగొండి పంచాయతీ కార్యదర్శి

## రూ. 18 వేలు తీసుకుంటూ దొరికిన పుల్లయ్య

**లక్ష్మిదేవిపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త):**



లంచగొండి అధికారులు ఇప్పుడు అన్ని శాఖల్లో ఉన్నారని విషయం ఒక్కొక్కటిగా బయ టికి వస్తుంది. నిన్న మొన్నటి వరకు పోలీస్ శాఖ హార్టికల్చర్ విద్యుత్ శాఖ వైద్య కళాశాలలో లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టిబడిన సంఘటనలు మరువకముందే తాజాగా పంచాయతీ కార్యదర్శి చేతివాటం ప్రదర్శించి అడ్డంగా దొరికిపోయాడు మండలంలోని రేగళ్ల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కాన్పాటి పుల్లయ్య రూప్ 18,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు... వివరాలు యల్ ఉన్నాయి. లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి కాంపాటి పుల్లయ్య రేగళ్ల పెద్ద తండా గ్రామానికి చెందిన భూక్యా లక్ష్మ అనే వ్యక్తి వద్ద ఇంటి కరెంటు మీటర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా ఆటను ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ప్రత్యక్షంగా ఏసీబీ అధికారుల సమక్షంలో లంచం డిమాండ్ చేస్తుండగా పంచాయతీ సెక్రెటరీ పుల్లయ్య పట్టుబడ్డారు. ఏసీబీ డిఎస్పి రమేష్ ఆఫ్ ద రికార్డుగా జరిగిన విషయాన్ని మీడియాకు వివరించారు. రేగళ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి కాంపాటి పుల్లయ్య ఓ వ్యక్తి నుండి ఇంటి కరెంటు నిమిత్తం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం 20000 రూపాయలను డిమాండ్ చేశారు. లంచం ఇచ్చు కోలేనని ఎంత ప్రాధేయపడినా వినకపోవడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించిన నేపథ్యంలో అతని నుండి ప్రత్యక్షంగా లంచం డిమాండ్ చేస్తుండగా పంచాయతీ కార్యదర్శి కాంపాటి పుల్లయ్యని అరెస్టు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆఫ్ ద రికార్డు గా మీడియాకు వివరించారు.ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం తీసుకోవడమే కాదు లంచం అడిగినా నేరమని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రేపు మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ సంతాప సభ

### -హాజరుకానున్న సీపీఐ ముఖ్య నాయకులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని పెద్దఆర్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొర్సా రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా .. మాజీ సర్పంచ్ సంతాప సభ పెద్దఆర్లగూడెంలో గురువారం జరగనుంది. ఈ సంతాపసభకు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర నాయకుడు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్ పలువురు నేతలు హాజరవుతున్నట్లు సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. మాజీ సర్పంచ్ సంతాప సభ సందర్భంగా సీపీఐ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు ఆ పథకం వర్తింపజేయాలని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో గ్రామసభలో నిర్వహించే లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలను గుర్తించి ఎంపిక చేయాలని గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిపొందిన వారిని జాబితాను పరిశీలించి ఎంపికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

**-కెనడాలో హిందూ దేవాలయంపై జరిగిన దాడికి ఖండన**

కెనడాలోని ప్రాంటన్‌లో హిందూ దేవాలయంపై కలిస్తానీలు దాడి చేయడాన్ని టీటీడీ హిందూ ధర్మపరిషత్ దుమ్ముగూడెం ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరిగిన ఈ సంఘటనపై కెనడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

## కామ్రేడ్ బత్తుల భీష్మారావుకు సిపిఎం ఘన నివాళి

*భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :*

ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు నిర్మించడమే అమర జీవీ కామ్రేడ్ బత్తుల భీష్మారావు కు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు . కామ్రేడ్ బత్తుల భీష్మారావు 39వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సిపిఎం కార్యాలయం నందు మంగళవారం జరిగింది. ముందుగా కామ్రేడ్ భీష్మారావు గారి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఉమ్మడి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ బత్తుల భీష్మారావు అని, ఆనాటి నరహంతక నక్సలైట్ గూండాలు దారికాచి హత్య చేసి సంపారని అన్నారు. సైదాంతికంగా ఎదుర్కోలేని నక్సలైట్లు ప్రాణాలు తీయడం ద్వారా ప్రజాఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నం చేశారని అన్నారు. అమరవీరులు అందించిన ఎర్రజెండాను ముందుకు తీసుకు పోవాలని, విస్తృతంగా ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అదే కామ్రేడ్ భీష్మారావు గారికి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. అనంతరం మాజీ వార్డ్ నెంబర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్ బాబు మాట్లాడుతూ... ఈ దాడిలో ఎమ్మెల్యేలు గా పనిచేసిన కామ్రేడ్ కుంజా బొజ్జి, కామ్రేడ్ సున్నం రాజయ్యలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. అనేకమంది అమరవీరుల రక్త తర్పణతో భద్రాచలం డివిజన్ సిపిఎం ఉద్యమం నిర్మితమైందని, అమరవీరుల ఆశయాలను పునికి పుచ్చుకొని సిపిఎం ఉద్యమాన్ని నిలబెట్టుకోవడం, బలోపేతం చేసుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, యు జ్యోతి, నకిర్నికటి నాగరాజు, ఎ . రత్నం, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్,అజయ్ కుమార్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వానికి ప్రతిరూపం కరుకుప్రసాద్

### -భద్రాద్రి గోదావరి వద్ద పుణ్యకార్యాలు

### -గోదావరిలో మునిగిపోతున్న ఎందరినో కాపాడున ఘనుడు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వచ్చే భక్తులు ముందుగా గోదావరి నదీ స్నానాన్ని తప్పకుండా ఆచరిస్తారు. అటువంటి తరుణంలో గోదావరిని చూసి తన్మయానందం చెంది ఉత్సాహంతో లోతు అంచనా తెలియకుండా గోదవరి నదిలో మునుగుతుంటారు. అటువంటి ఎంతోమంది ప్రాణాలను గోదావరి వద్ద ఫోటో తీస్తూ, అదేవిధంగా బోట్‌ను నడుపుతూ జీవనం సాగించే కరుకు ప్రసాద్ కాపాడాడు. అదేవిధంగా గోదావరిలో దూకి ఆత్మాహత్యానికి పాల్పడిన వారిని సైతం తన బోట్ సహాయంతో వెళ్ళి వెంటనే ప్రాణాలను రక్షించడం, గోదావరి మునిగి చనిపోయిన మృతదేహాలను వెలికి తీయడంలో సైతం పోలీసులకు సహకరిస్తుంటాడు. దీంతో అటు అధికారులు, పోలీసులు, ఇటు పట్టణ వాసుల మన్ననలు పొందుతుంటారు. ఈ తరుణంలో మంగళవారం తెల్లవారుజామున గోదావరి నది స్నానానికి వచ్చిన ఒక భక్తుడు తన సెల్‌ఫోన్‌ను మరిచి వెళ్ళిపోగా ఆ సెల్‌ఫోన్‌ను ప్రసాద్‌కు దొరికింది. స్థానిక స్థానిక పోలీసులను సంప్రదించి నాకు సెల్‌ఫోన్ దొరికిందని సమాచారం ఆ సెల్‌ఫోన్‌ను పోలీసులకు అప్పజెప్పే ప్రయత్నం చేయగా ఇంతలోనే సదరు ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి కుటుంబసభ్యులు ఆ ఫోన్‌కు ఫోన్ చేసి మా ఫోన్ అంటూ తెలియజేశారు. దీంతో కరుకు ప్రసాద్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్సై విజయలక్ష్మి సమక్షంలో సెల్‌ఫోన్‌ను అందజేశారు. దీంతో ఎస్సై విజయలక్ష్మి, పట్టణ వాసులు ప్రసాద్‌ను అభినందించారు. మానవత్వానికి కరుకుప్రసాద్ ప్రతిరూపమంటూ కితాబు ఇస్తూ కొనియాడారు.

## పెన్షన్‌ల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఏటీవో విష్ణురావు, ఎస్‌టీవోటీ సుభద్రలకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కే.ఎస్ఎల్‌వీ ప్రసాద్‌లు మాట్లాడుతూ .. కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్‌సీ రిపోర్టును తెప్పించుకుని వెంటనే పీఆర్సీని అమలు చేయాలని కోరారు. ధర్నాకు సౌహార్ధ ప్రతినిధులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులు టీఎన్‌జీవోస్ భద్రాచలం అధ్యక్ష,కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణలు, యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి విజయ్‌లు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సుబ్బయ్యచౌదరి, రాజబాబు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, టీ.వీ.చలం, దీకొండ వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, శివప్రసాద్, భద్రీనాథ్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఈశ్వరమ్మ, అన్నపూర్ణాదేవి, సుందర నవమని, చంద్రావతి, ఉమాదేవి, వీ.రంగయ్య, పుస్పాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్ జిల్లాలో ఐ ఈడి కలకలం

*చర్ల : ప్రభాతవార్త :*

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లా సన్నార్ కొర్చోలి అటవి ప్రాంతంలో కూబింగ్ కు వెళ్లిన పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐదు కిలోల ఐఈడి బాంబుని కనుగోని పోలీసులు నిర్వీర్యం చేసారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.



## నేను పరమశివుడిని అంటూ బాలుడు హల్చల్

### మూఢనమ్మకాలతో ముందడుగు వేసిన గ్రామస్తులు

### ఆరడుగుల గోయి తవ్వితే నందీశ్వరుడు పరమశివుని విగ్రహాలు బయటపడతాయి అంటున్న బాలుడు.

### పరమశివుని విగ్రహాలు బయటపడితే గుడికట్టి ఇస్తాం అంటున్న ఫారెస్ట్ అధికారులు...

*మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 05:*



ఆ గ్రామంలో ఓ వింత సంచలనం సృష్టిస్తుంది అశోక్ అనే 15 సంవత్సరాల బాలుడికి రెండు నెలలుగా పరమశివుడు కలలోకి వస్తున్నాడని కుటుంబ సభ్యులు గ్రామ స్తులకు తెలియజేస్తూ, ఊరు చివరలోని ఫారెస్ట్ భూమిలో గల పుట్టలో నందీశ్వరుడు పరమశివుని విగ్రహాలు ఉన్నాయంటూ 15 సంవత్సరాల బాలుడు పూనకంతో గ్రామస్తులకు తెలుపుతున్నాడు, బాలుడు కలలో పరమశివుడు కనిపిస్తున్నాడని నేను కొలువై ఉన్నాను నన్ను పూజించండి అంటూ జోరుగా ప్రచారం జరగడంతో ముందుకు కదిలిన గ్రామస్తులు బాలుడు చూపించిన ప్రదేశంలో ఆరడుగుల తవ్వకాలు జరుపుతున్న గ్రామస్తులు. ఈ ఘటన కమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, కమలాపురం గ్రామంలో పరమశివుడు నందీశ్వరుడు ని విగ్రహాలు బయటపడతాయంటూ బాలుడు చూపిన ప్రదేశంలో పుట్టలో ఆరడుగుల గోవితవ్వుతున్న గ్రామస్తులు మాట్లాడుతూ, రెండు నెలలగా 15 సంవత్సరాల అశోక్ అనే బాలుడి ఒంటిపై పరమశివుడు రావడంతో బాలుడికి పూనకాలు వస్తున్నాయని అంటున్నారు, మొదటగా గ్రామస్తులు ఎవరు నమ్మలేదని రెండు నెలలుగా బాలుడు ఆ పుట్ట వద్దకు వెళ్లి ఈ పుట్టలోనే ఆరడుగుల లోతులో నందీశ్వరుడు పరమశివుని విగ్రహాలు ఉన్నాయంటూ విగ్రహాలను బయటకు తీసి మమ్ములను కొలవండి అంటూ బాలుడు చెప్తున్నాడని తెలిపారు. బాలుడు గత రెండు నెలలుగా భోజనం చేయడం లేదని పాలు మాత్రమే తాగుతున్నాడని గ్రామస్తులు అంటున్నారు. బాలుడు చెప్పిన విధంగా పుట్టలో ఆరడుగులు గవి తవ్వుతున్నామని నందీశ్వరుడు పరమశివుని విగ్రహాలు ఉన్నాయని పూర్తి నమ్మకంతో ఉన్నామన్నారు. బాలుడు చెప్పిన విధంగా విగ్రహాలు బయటపడితే గుడి కట్టిస్తామని విగ్రహాలు బయటపడకుంటే ఫారెస్ట్ స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లాలని ఫారెస్ట్ అధికారులు అంటున్నారు. గ్రామస్తులు తెలుపుతున్న విధంగా ఇదే ప్రాంతంలో వందల సంవత్సరాల క్రితం కుమ్మరి కుంట అనే గ్రామం ఉండేదని ఈ గ్రామంలో నందీశ్వరుడు ఆలయం ఉండేది అన్నారు. మహా శివుడి పూనుకో వచ్చిన బాలుడు తెలుపుతున్నాడు, 15 సంవత్సరాల బాలుడు చెప్పే విధంగా నందీశ్వరుడు విగ్రహం బయటపడితే మణుగూరు ప్రాంతంలో మరో ఎర్రవరంగా మారే అవకాశం ఉందంటున్నారు. ఏదేమైనా ఆరడుగుల లోతు గోవి తవ్వితే తెలుస్తుందని అంటున్నారు.